తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలుగు-వెలుగు
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 8096660656

సంపుటి: 03 సంచిక: 80 హైదరాబాద్ సంపాదకులు గున్నాల అనిల్ రెడ్డి 18 గురువారం సెప్టెంబరు 2025 పేజీలు: 8 వెల: రూ. 6/-

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,



# కొత్త జోష్

కాంగ్రెస్‌లో నూతన ఉత్సాహం స్థానిక పోరుకు సన్నద్ధం,
సామాజిక న్యాయానికి పెద్ద పీట
కార్యకర్తలకు ప్రోత్సాహం...నాయకులకు గుర్తింపు..
కొత్త పదవులు, కొత్త బాధ్యతలు

"తెలంగాణలో అధికార పార్టీ అయిన కాంగ్రెస్, స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడానికి చర్యలు చేపట్టింది. సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న పార్టీ పదవుల భర్తీపై ఇప్పుడు ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఈ చర్యలతో పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నింపాలని లక్ష్యంగా పెట్టుకుంది."

**హైదరాబాద్, సెప్టెంబర్ 17,** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత, పార్టీ కోసం కష్టపడిన నాయకులకు, కార్యకర్తలకు సముచిత స్థానం దక్కలేదనే అసంతృప్తి కొంతకాలంగా ఉంది. సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పలుమార్లు హామీ ఇచ్చినా, నామినేటెడ్ పోస్టులు, పార్టీ పదవులు ఆలస్యం కావడం వల్ల వారిలో నిరుత్సాహం నెలకొంది. ఈ నేపథ్యంలో, ఇప్పుడు పదవుల పంపిణీని వేగవంతం చేయడం ద్వారా పార్టీని ఎన్నికలకు సిద్ధం చేస్తున్నారు.

**డీసీసీ కమిటీల బలోపేతం: ప్రణాళికాబద్ధంగా అడుగులు**
జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ)లను బలోపేతం చేయడమే ఈ ప్రణాళికలో ప్రధాన లక్ష్యం. పార్టీ ఇప్పటికే ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జుల నుంచి ఆశావహుల జాబితాలను సేకరించింది. ఉమ్మడి రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ జిల్లాల్లో ఈ ప్రక్రియ ఇప్పటికే పూర్తయింది. పీసీసీ కార్యాలయం నుంచి అభ్యర్థుల బయోడేటాను కూడా ధృవీకరించినట్లు సమాచారం. ఈ కమిటీల ఎంపికలో పార్టీ నాయకుల మధ్య విభేదాలు రాకుండా, స్థానిక నేతల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ పదవుల కేటాయింపులో సామాజిక వర్గాలకు ప్రత్యేక

మిగతా 2లో

# ఆర్మీ బేస్‌పై ఆత్మాహుతి దాడికి ప్లాన్..

**పాకిస్థాన్ వీడియోలకు ప్రభావితం**
**దాడికి యత్నించి, చేయి కోల్పోయిన విద్యార్థి**
**మతం పేరుతో ఉగ్రవాదం వైపు మళ్ళిన యువకుడు**
**బాంబు తయారీలో పేలుడు**
**తండ్రికి, తనకి తీవ్ర గాయాలు**
**కుట్రను బయటపెట్టిన పోలీసులు**
**ఎన్ఐఏ, ఇంటెలిజెన్స్ బృందాల దర్యాప్తు**
**పరువునష్టం భయంతో కుటుంబం**
**బాంబు తయారీని దాచడానికి ప్రయత్నం**

2



ఆర్మీ బేస్‌పై ఆత్మాహుతి దాడికి ఒక విద్యార్థి ప్లాన్ వేశాడు. ఆన్‌లైన్‌లో కెమికల్స్ కొనుగోలు చేశాడు. బాంబు తయారు చేస్తుండగా పేలుడు సంభవించింది. తీవ్రంగా గాయపడిన అతడు చేతిని కోల్పోయాడు. పేలుడుపై పోలీసులు దర్యాప్తు చేయగా ఈ కుట్ర బయటపడింది.

# ఈసీ చరిత్రాత్మక నిర్ణయం

**ఈవీఎంబ్యాలెట్ పేపర్‌లో మార్పు**
**ఇకపై అభ్యర్థి కలర్ ఫోటోతో**
**పాటు మెరుగైన ఫాంట్**
**ఓటరు అనుకూల మార్పులు**
**బిహార్ ఎన్నికల నుంచి అమలు**
**పారదర్శకతకు పెద్ద పీట**
**నకిలీ అభ్యర్థులకు చెక్**

2



# జనశక్తికి కృతజ్ఞతలు

**వికసిత్ భారత్ కోసం మరింత ఉత్సాహంతో పని చేస్తా**
**పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన వారికి ధన్యవాదాలు**
**ప్రధాని మోదీ**



2

# మన పోరాటాల చరిత్ర అద్భుతం

**నియంతృత్వ పాలనను తరిమికొట్టాం**
**విద్య, ఉద్యోగాలపై యువతకు భరోసా కల్పిస్తాం**
**కృష్ణా నదిపై పోరాటం ఆగదు**
**ప్రపంచ స్థాయి నగరంగా హైదరాబాద్ బ్రాండ్ తీర్చిదిద్దుతాం: సీఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్:** హైదరాబాద్‌లోని పబ్లిక్ గార్డెన్స్‌లో జరిగిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ పోరాట చరిత్రను స్మరించుకుని, తమ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఎలా పనిచేస్తుందో వివరించారు.

**ప్రజాపాలనే మా నినాదం:** సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ చరిత్ర ప్రపంచ ఉద్యమాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగినదని, ప్రజలే తమ చరిత్రను రాసుకున్నారని అన్నారు. గత నియంతృత్వ పాలనను పక్కనపెట్టి, ప్రజాపాలనను తీసుకొచ్చామని తెలిపారు. తమ ప్రభుత్వంలో బంధుప్రీతి, పక్షపాతాలకు తావులేదని, స్వేచ్ఛ, సమాన అవకాశాలు, సామాజిక న్యాయంలో తెలంగాణ ఒక రోల్ మోడల్‌గా నిలుస్తుందని పేర్కొన్నారు.

**విద్య, ఉద్యోగాలకు ప్రాధాన్యత:** యువత చదువు ద్వారా తమ సత్తా చాటాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. త్వరలో

మిగతా 2లో

# అన్నదాతకు భారీ నష్టం

**మిషన్ కాకతీయ నిధులు వృథా**
**నాణ్యత లేని పనులతో రైతులకు శాపం**
**భారీ వర్షాలకు పెరిగిన నష్టం**
**2000 ఎకరాల పంట నాశనం**
**నిధుల లేమితో నిలిచిపోయిన మరమ్మతులు**
**పరిహారం, మరమ్మతుల కోసం రైతుల డిమాండ్**



**అదిలాబాద్, సెప్టెంబర్ 17,** నిర్మల్ జిల్లాలో చెరువుల నిర్వహణ లోపం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో ఉన్న చెరువులను ఇటీవల నీటిపారుదల శాఖకు బదిలీ చేసినప్పటికీ, వాటి నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. వర్షాలు పడినప్పుడల్లా ఏ చెరువు ఎక్కడ తెగుతుందోనని రైతులు భయపడుతున్నారు.

**మిషన్ కాకతీయ పనుల్లో నాణ్యత లోపం**
గత బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ కాకతీయ కింద జిల్లాలోని 240 చెరువుల పునరుద్ధరణ కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసింది. అయితే, కట్ట వెడల్పు, అలుగు, తూము మరమ్మతు వంటి పనులు నాణ్యతగా చేపట్టకపోవడంతో అవి

మిగతా 2లో



2

**సింగిల్ జడ్జి తీర్పును రద్దు చేయండి..**
**గ్రూప్-1పై టీజీపీఎస్సీ అప్పీలు**

# హైదరాబాద్‌లో భారీ వర్షం

**మూడు కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు**
**జలమయమైన రహదారులు**
**ఇబ్బందులు ఎదుర్కొన్న వాహనదారులు**

2



**నియంతలా వ్యవహరిస్తున్న సీఎం**



**ఎల్ అండ్ టీపై బెదిరింపులు**
**రేవంత్ రెడ్డి కుటుంబానికి కాంట్రాక్టులు**
**రీజనల్ రింగ్ రోడ్, ఎయిర్‌పోర్ట్ ఎక్స్‌ప్రెస్‌వే పై కేటీఆర్ తీవ్ర విమర్శలు**

2

తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రజాపక్షం ప్రజల పక్షం

## గ్రూప్-1పై టీజీపీఎస్సీ అప్పీలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 17** గ్రూప్-1 పరీక్షల నిర్వహణపై ఈ నెల 9న సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును రద్దు చేయాలని కోరుతూ



తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) బుధవారం హైకోర్టులో అప్పీల్ పిటిషన్ దాఖలు చేసింది. సింగిల్ జడ్జి తుది తీర్పు గతంలో వెలువరించిన మధ్యంతర ఉత్తర్వులకు విరుద్ధంగా ఉన్నదని ఆ పిటిషన్‌లో పేర్కొన్నది. టీజీపీఎస్సీ తరఫున అదనపు కార్యదర్శి, నోడల్ అధికారి (లీగల్) ఆర్ సుమతి ఈ పిటిషన్ దాఖలు చేశారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలో 719 మంది అభ్యర్థులు ఒకే రకమైన మారులు సాధించడం, అభ్యర్థుల సంఖ్యలో వ్యత్యాసంపై టీజీపీఎస్సీ ఇచ్చిన వివరణను సింగిల్ జడ్జి పరిగణనలోకి తీసుకోలేదని, కోఠి మహిళా కాలేజీలో పరీక్ష రాసిన అభ్యర్థుల్లో 14.8% మంది టాప్-500 మందిలో ఉన్నారనేందుకు ఆధారాలు లేవని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. భువనగిరి మండలం నందనం గ్రామానికి చెందిన పరమేశ్ మట్టా, మరో 221 మంది అభ్యర్థులను ప్రతివాదులుగా చేర్చిన ఈ పిటిషన్‌పై హైకోర్టు డివిజన్ బెంచ్ త్వరలో విచారణ జరుపనున్నది.

## ఈసీ చరిత్రాత్మక నిర్ణయం

ఢిల్లీ: ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ బ్యాలెట్ పేపర్లలో కేంద్ర ఎన్నికల సంఘం ఒక చరిత్రాత్మక మార్పును తీసుకొచ్చింది. ఇకనుంచి బ్యాలెట్ పేపర్లలో అభ్యర్థి పేరు, పార్టీ గుర్తుతో పాటు కలర్ ఫోటోను కూడా ప్రదర్శించనున్నారు. ఈ కొత్త విధానం బీహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచి అమల్లోకి రానుంది.

ఈ మార్పుకు ప్రధాన కారణం ఎన్నికల ప్రక్రియను మరింత సులభతరం చేయడం. ఎలక్షన్ నిర్వహణ నియమాలు 1961లోని రూల్ 49ని సవరిస్తూ ఈసీ ఈ నిర్ణయం తీసుకుంది. అభ్యర్థి ఫోటో స్పష్టంగా కనిపించేలా, అలాగే బ్యాలెట్ పేపర్‌పై ఫాంట్ పరిమాణం, నాణ్యతను కూడా పెంచనున్నారు. దీనివల్ల ఓటర్లు తమ అభ్యర్థిని సులభంగా గుర్తించగలుగుతారు. అంతేకాకుండా, ఒకే పేరుతో ఉన్న అభ్యర్థుల విషయంలో తలెత్తే గందరగోళాన్ని నివారించవచ్చని ఈసీ భావిస్తోంది.

గత ఆరు నెలల్లో ఎన్నికల ప్రక్రియను మెరుగుపరచడానికి ఈసీ చేపట్టిన 28 ముఖ్య చర్యలలో ఇది ఒకటి. ఈ నిర్ణయం ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను పెంచడంతో పాటు, నకిలీ అభ్యర్థులను గుర్తించడంలో ఓటర్లకు సహాయపడుతుంది. ఈ కొత్త విధానం ఓటర్లకు మరింత విశ్వాసాన్ని కల్పిస్తుందని, ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## జనశక్తికి కృతజ్ఞతలు

ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా దేశవిదేశాల నుంచి శుభాకాంక్షలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే అందరికీ కృతకజ్ఞతలు తెలుపుతూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ సందేశాలు తనకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చాయని, ఇకపై వికసిత్ భారత్ కలను నెరవేర్చే దిశగా అంకితభావంతో పనిచేస్తానని అన్నారు. 'జనశక్తికి కృతజ్ఞతలు. దేశవిదేశాల నుంచి వచ్చిన శుభాకాంక్షలు, ఆశీర్వాదాలు, ఆప్యాయతతో కూడిన సందేశాలతో ఉప్పొంగిపోయా. ఈ అనురాగం ఎంతో ప్రేరణగా నిలుస్తోంది. కేవలం నా ఒక్కడికే కాకుండా మెరుగైన భారత నిర్మాణం కోసం మనమంతా కలిసి చేస్తున్న పనులకు ఆశీర్వాదంగా భావిస్తున్నా. మరోవైపు, దేశవ్యాప్తంగా వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దేశవాసుల్లో అంతర్లీనంగా ఉన్న ఈ మంచితనమే సమాజాన్ని నిలబెడుతోంది. సానుకూల దృక్పథం, ఆశావాదంతో అన్ని సవాళ్లను అధిగమించేందుకు ధైర్యాన్ని అందిస్తోంది. వికసిత్ భారత్' కలను సాకారం చేసేందుకు మరింత శక్తి, అంకితభావంతో పనిచేయాలని నిశ్చయించుకున్నా. అందరికీ మంచి ఆరోగ్యం, శ్రేయస్సు కోసం ప్రార్థిస్తున్నాను' అని ప్రధాని మోదీ రాసుకొచ్చారు.జన్మదినం పురస్కరించుకుని ప్రధాని మోదీకి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధినేత పుతిన్ సహా వివిధ దేశాల నేతలు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, కేంద్ర మంత్రులు, సినీ నటులు, వివిధ రంగాల ప్రముఖులు సామాజిక మాధ్యమాల వేదికగా పోస్టులు పెట్టారు. ఆయా రాష్ట్రాల్లో పెద్దఎత్తున సేవా కార్యక్రమాల నిర్వహణతోపాటు వివిధ పథకాలకు శ్రీకారం చుట్టారు. దేశవ్యాప్త ఆరోగ్య, పోషకాహార ప్రచార పక్షోత్సవాన్ని మోదీ మధ్యప్రదేశ్‌లోని ధార్ నుంచి ప్రారంభించారు. 'స్వస్థ్ నారి సశక్త్ పరివార్' పేరుతో దీనిని, జాతీయ పోషకాహార మాసోత్సవాన్ని కూడా ఆయన ప్రారంభించారు. 'ప్రధానమంత్రి మాతృ వందన యోజన' కింద పది లక్షలమంది మహిళల బ్యాంకు ఖాతాలకు డబ్బును బదిలీ చేశారు. మాతాశిశు ఆరోగ్యంపై అవగాహన పెంచే 'సుమన్ శక్తి చాట్‌బాట్'ను ప్రారంభించారు.మోదీ పుట్టినరోజును పురస్కరించుకుని బీజేపీ పక్షం రోజుల పాటు "సేవా పఖ్వాడ"ను ప్రారంభించింది. కేంద్రం, రాష్ట్రాల్లోని బీజేపీ పాలిత ప్రభుత్వాలు అక్టోబర్ 2 వరకు దేశవ్యాప్తంగా స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడానికి ఆరోగ్య శిబిరాలు, పరిశుభ్రత డ్రైవ్, మేధావుల సమావేశాలు వంటి అనేక ప్రచార కార్యక్రమాలను నిర్వహించనున్నాయి. మహిళలు, పిల్లల ఆరోగ్యం-పోషకాహారంపై దృష్టి సారించే దేశవ్యాప్త ప్రచారాన్ని ప్రారంభించనున్నారు మోదీ.

## కొత్త జోష్

ప్రాధాన్యత ఇస్తోంది. డీసీసీ కమిటీల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించనున్నారు. పార్టీ కోసం నిజంగా కష్టపడిన వారికి, సమన్వయంతో పనిచేసే వారికి ఈ పదవుల్లో ప్రాధాన్యత ఇస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలే ప్రధాన లక్ష్యంగా ఈ కమిటీలను ఎంపిక చేశారు.నూతనంగా ఏర్పడే కమిటీల్లో డీసీసీ అధ్యక్షుడితో పాటు వైస్ ప్రెసిడెంట్, అధికార ప్రతినిధి, ఇద్దరు జనరల్ సెక్రటరీలు ఉంటారు. అలాగే మండల, గ్రామ స్థాయిల్లోనూ కమిటీలు నియమిస్తారు. ఈ కొత్త కమిటీలకు పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పార్టీ జెండా, ఎజెండాపై పూర్తి స్థాయిలో దిశానిర్దేశం చేయనున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలు, ప్రజాపాలన, విద్య, వైద్యం, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం కొత్త కమిటీల ప్రధాన బాధ్యత. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలకు వెళ్తామని పీసీసీ అధ్యక్షుడు ఇప్పటికే ప్రకటించారు. ఈ పదవుల పంపిణీ, కొత్త కమిటీల ఏర్పాటు ద్వారా బీఆర్ఎస్, బీజేపీలకు గట్టి పోటీ ఇవ్వాలని కాంగ్రెస్ వ్యూహం రచిస్తోంది. స్థానికంగా పార్టీని బలోపేతం చేసి, సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలను తమ ఖాతాలో వేసుకోవడమే కాంగ్రెస్ లక్ష్యం. ఈ కసరత్తు పార్టీలో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందా లేదా అనేది వేచి చూడాలి.

## అన్నదాతకు భారీ నష్టం

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ నిర్లక్ష్యం వల్ల ప్రజాధనం వృథా అయ్యిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఆగస్టు, సెప్టెంబర్ మాసాల్లో కురిసిన వర్షాలకు జిల్లాలో మొత్తం 28 చెరువులకు గండ్లు పడగా, మరో 50 చెరువులు తాత్కాలికంగా దెబ్బతిన్నాయి. నర్సాపూర్, కద్లాల్, కుభీర్, తానూరు వంటి పలు మండలాల్లోని చెరువులు తెగిపోవడంతో నీరంతా ఖాళీ అయిపోయింది. దీనివల్ల దాదాపు 2,000 ఎకరాల్లో పంట నాశనమైంది. పొలాల్లో ఇసుక మేటలు, మట్టి దిబ్బలు పేరుకుపోవడంతో వాటిని తొలగించడానికి రైతులు లక్షలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోంది.

**ప్రభుత్వ నిర్లక్ష్యంపై రైతుల ఆగ్రహం**

తెగిపోయిన చెరువులకు మరమ్మతులు చేపట్టాలని రైతులు ఎన్నిసార్లు విన్నవించినా నిధుల లేమి కారణంగా అధికారులు స్పందించడం లేదు. ఈ పరిస్థితి వల్ల ఈ సీజన్‌లో పంటలు కోల్పోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి, దెబ్బతిన్న చెరువులకు మరమ్మత్తులు చేపట్టాలని, నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 25,000 పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే ఈ సమస్యను పరిష్కరించి, రైతులను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

## ఆర్మీ బేస్‌పై ఆత్మాహుతి దాడికి విద్యార్థి ప్లాన్..

చండీగఢ్: పంజాబ్‌లోని బఠిండా జిల్లాలో ఓ న్యాయ విద్యార్థి ఆన్‌లైన్ రాడికల్ వీడియోలకు ప్రభావితమై ఆత్మాహుతి దాడికి కుట్ర పన్నడం కలకలం రేపింది. ఈ ప్రయత్నంలో బాంబు తయారు చేస్తుండగా పేలుడు సంభవించి, అతడు తన కుడి చేతిని కోల్పోయాడు.

**రాడికల్ వీడియోలకు ప్రభావితం**

జీదా గ్రామానికి చెందిన 19 ఏళ్ల గురుప్రీత్ సింగ్, లా స్టూడెంట్. చదువులో చురుగ్గా ఉండే ఈ విద్యార్థి, పాకిస్తాన్ వీడియోలకు ఆకర్షితుడయ్యాడు. కాశ్మీరీ ప్రజలు హింసకు గురవుతున్నారని చూపించే తప్పుడు సమాచారానికి, జైష్-ఎ-మొహమ్మద్ చీఫ్ మౌలానా మసూద్ అజారీకు సంబంధించిన వీడియోలకు ప్రభావితమై, సొంతంగా తీవ్రవాదం వైపు అడుగులు వేశాడు. జమ్మూకశ్మీర్‌లోని కథువాలో ఆర్మీ స్థావరంపై ఆత్మాహుతి దాడి చేయాలని ప్రణాళిక వేసుకున్నాడు.

**పేలుడుతో కుట్ర బట్టబయలు**

బాంబు తయారీ కోసం గురుప్రీత్ ఆన్‌లైన్‌లో రసాయనాలను 'ఇక్బాల్' అనే నకిలీ పేరుతో కొనుగోలు చేశాడు. సెప్టెంబర్ 10న ఇంట్లోనే బాంబు తయారు చేస్తుండగా పేలుడు సంభవించింది. ఈ దుర్ఘటనలో గురుప్రీత్ తన కుడిచేతిని కోల్పోగా, అతని తండ్రి జగ్తార్ సింగ్ కూడా గాయపడ్డాడు. పరువు పోతుందనే భయంతో కుటుంబం ఈ విషయాన్ని దాచడానికి ప్రయత్నించింది. గాయపడిన తండ్రీకొడుకులను ఆసుపత్రిలో చేర్పించారు. **పోలీసుల దర్యాప్తు**ఆసుపత్రి వర్గాల ద్వారా పోలీసులకు ఈ పేలుడు విషయం తెలియడంతో, వారు దర్యాప్తు ప్రారంభించారు. గురుప్రీత్ ఇంటికి చేరుకున్న ఫోరెన్సిక్ బృందాలు అక్కడ మిగిలి ఉన్న రసాయనాలను, బాంబు తయారీకి వాడిన వస్తువులను, కొరియర్ ప్యాకేజీలు, సూసైడ్ జాకెట్‌ను స్వాధీనం చేసుకున్నాయి. పంజాబ్ ఇంటెలిజెన్స్ బ్యూరో, ఎన్ఐఏ, మరియు కథువా పోలీసులు కూడా ఈ కేసు దర్యాప్తులో పాలుపంచుకుంటున్నారు. గురుప్రీత్ కోలుకున్న తర్వాత మరింత లోతుగా విచారించడానికి పోలీసులు ఎదురుచూస్తున్నారు. ఈ సంఘటన యువతపై రాడికల్ వీడియోల ప్రభావం ఎంత తీవ్రంగా ఉంటుందో మరోసారి నిరూపించింది.

## మన పోరాటల చరిత్ర అద్భుతం

రాష్ట్ర విద్యా విధానాన్ని తీసుకువస్తామని, పాఠశాలల రూపురేఖలు మార్చబోతున్నామని చెప్పారు. విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పారదర్శకంగా పోటీపరీక్షలు నిర్వహించి వేగంగా ఫలితాలు వెల్లడించామని, సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. యువత భవిష్యత్తును నాశనం చేసే డ్రగ్స్ సమస్యను పూర్తిగా అరికడతామని హామీ ఇచ్చారు.

**రైతు సంక్షేమం, జలాల రక్షణ**

ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతుల సంక్షేమం విషయంలో రాజీ పడలేదని సీఎం అన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, ఏ రాష్ట్రం చేయని విధంగా రైతులకు మేలు చేస్తున్నామని పేర్కొన్నారు. అలాగే, కృష్ణా, గోదావరి నదీజలాలపై రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. కృష్ణా జలాల్లో తమ వాటా అయిన 904 టీఎంసీల కోసం ట్రిబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపిస్తామని, ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి చేసి ఫ్లోరైడ్ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.హైదరాబాద్‌కు గోదావరి జలాలు తీసుకొచ్చి కాలుష్య రహిత నగరంగా మారుస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. మూసీ నది పక్కన ఉన్న పేదలకు మంచి జీవన ప్రమాణాలు, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, పర్యాటకులను ఆకర్షించేలా మూసీ నదిని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్‌ను 'గేట్‌వే ఆఫ్ వరల్డ్'గా తీర్చిదిద్దుతామన్నారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, ఫ్యూచర్ సిటీ, రీజనల్ రింగ్ రోడ్డు, బుల్లెట్ రైలు వంటి ప్రాజెక్టులతో అభివృద్ధి చేస్తామని విజన్ డాక్యుమెంట్‌ను డిసెంబర్ 9న విడుదల చేస్తామని తెలిపారు.

## హైదరాబాద్‌లో భారీ వర్షం

హైదరాబాద్ హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, అమీర్‌పేట, యూసఫ్‌గూడ, ఎస్ఆర్ నగర్, సనత్‌నగర్, ఎర్రగడ్డ, మియాపూర్, మదీనాగూడ, చందానగర్, లింగంపల్లి, గచ్చిబౌలి, మాదాపూర్, రాయదుర్గం, కటేపల్లి, కేపీహెచ్‌బీ, నిజాంపేట్, బాచుపల్లి, యినప్రల్లి, అల్వాల్, బొల్లారం, బేగంపేట, సుచిత్ర, కొంపల్లి, గండిమైసమ్మ, దుండిగల్, గుండ్లపోచంపల్లి, సూరారం, జీడిమెట్ల, గాజులరామారంలో వర్షం పడుతోంది.

**మూడు కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు :** భారీ వర్షంతో రహదారులు జలమయ్యమయ్యాయి. యూసుఫ్‌గూడా కృష్ణానగర్ బి బ్లాక్‌లో వరద నీరు ఉధృతంగా ప్రవహించడంతో వాహనదారులు, వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మాదాపూర్-హైటెక్ సిటీ చౌరస్తా వద్ద భారీ వర్షంతో ట్రాఫిక్ జామ్ అయింది. అమీర్‌పేట, రాయదుర్గం, బంజారాహిల్స్ ఐకియా మార్గంలో తదితర ప్రాంతాల్లో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. మియాపూర్- చందానగర్ నగర్ మార్గంలో రహదారిపై మోకాలిలోతు నీరు నిలిచిపోయింది. దీంతో ముంబయి జాతీయ రహదారిపై మూడు కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి. గాంధీనగర్ రోడ్ నం.7లో వరద నీటిలో పలు ద్విచక్రవాహనాలు కొట్టుకుపోయాయి.

**మాదాపూర్- హైటెక్ సిటీ చౌరస్తా వద్ద భారీగా ట్రాఫిక్ జామ్**

అధికారులు అప్రమత్తంగా ఉండాలన్న రేవంత్ రెడ్డి : నగరంలో భారీ వర్షాల దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. అన్ని విభాగాలు సమన్వయంతో ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని అన్నారు. నీళ్లు నిలిచిన, ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడిన చోట్ల పోలీస్, ట్రాఫిక్, హైడ్రా విభాగాలు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. లోతట్టు ప్రాంతాలు, నాలాలున్న చోట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు.

**2-3 గంటల్లో తేలికపాటి వర్షం :** ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, హైదరాబాద్, జగిత్యాల, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మహబూబ్ నగర్, మేడ్చల్ మల్కాజిగిరి, నిర్మల్, నిజామాబాద్, సంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, జిల్లాలలో తదుపరి 2-3 గంటల్లో తేలికపాటి వర్షం, గరిష్ట ఉపరితల గాలి వేగం గంటకు 40 కి.మీ కంటే తక్కువ (గాలులలో) తేలికపాటి ఉరుములతో కూడిన వర్షాలు వచ్చే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించారు. కరీంనగర్, మెదక్, రంగారెడ్డి, జిల్లాలలో తదుపరి 2-3 గంటల్లో మోస్తరు వర్షం, గంటకు 41 - 61 కి.మీ.ల మధ్య గరిష్ట ఉపరితల గాలి వేగంతో (గాలులు వీచే) మోస్తరు ఉరుములతో కూడిన వర్షాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.

## నియంతలా వ్యవహరిస్తున్న సీఎం

హైదరాబాద్: తెలంగాణలోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియంతలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో గ్రూప్-1 అభ్యర్థులు, విద్యార్థులు తమ సమస్యలపై కనీసం రౌండ్‌టేబుల్ సమావేశాలు కూడా నిర్వహించుకోలేని పరిస్థితి నెలకొందని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో విలేకరులతో మాట్లాడిన ఆయన, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత చేసిన ఒక్క మంచి పని అయినా చెప్పాలని సవాల్ విసిరారు.ప్రస్తుత ప్రభుత్వం అన్ని వర్గాల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. పాఠశాలలు, కళాశాలలు మూతపడ్డాయని, ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోవడంతో ఆసుపత్రులు స్తంభించాయని అన్నారు. ఆశా వర్కర్లు, రేషన్ డీలర్ల ఆందోళనలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని, ముఖ్యమంత్రి సచివాలయానికి రావడం లేదని విమర్శించారు. హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు నుంచి ఎల్ %అండ్% టి సంస్థ వైదొలగడానికి ముఖ్యమంత్రి బెదిరింపులు, ముడుపుల కోసం వేధింపులే కారణమని కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. గతంలో ఎల్%అండ్%టి చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్‌ను జైల్లో పెడతానని బెదిరించారని, ఇలాంటి చర్యల వల్ల ప్రైవేట్ కంపెనీలు రాష్ట్రం నుంచి వెళ్లిపోతున్నాయని విమర్శించారు. త్వరలో గతంలో వివాదాస్పదమైన ఎంఆర్ సంస్థ ఆస్తులను రేవంత్ రెడ్డి అమ్మబోతున్నారని, ఇందులో ఎంత కమిషన్ తీసుకున్నారో తెలుస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో బంధుప్రీతి లేదన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. సుజన్ రెడ్డి, అమిత్ రెడ్డిలకు వందల కోట్ల కాంట్రాక్టులు ఇచ్చారని, బంధుప్రీతి లేకుంటే ఈ కాంట్రాక్టులు ఎలా వస్తాయని ప్రశ్నించారు. ముడుపులు వసూలు చేసి ఢిల్లీకి పంపడమే రేవంత్ రెడ్డి ఏకైక పని అని ఆరోపించారు.గత ప్రభుత్వం నిర్మించిన రీజినల్ రింగ్ రోడ్, ఎయిర్‌పోర్ట్ ఎక్స్‌ప్రెస్‌వే వంటి ప్రాజెక్టులను రద్దు చేయడంపై కేటీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. రీజినల్ రింగ్ రోడ్ అలైన్‌మెంట్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం తమ సొంత ప్రయోజనాల కోసం మార్చుకుంటుందని, దీనివల్ల వేలాది మంది రైతులు భూములు కోల్పోతున్నారని ఆరోపించారు

తెలుగు-వెలుగు

# వలసల ఉద్యమం...

సంపాదకీయం

అభివృద్ధి చెందిన దేశాలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య వలసలు. ఆయా దేశాల్లో జీవన ప్రమాణాలు అత్యున్నతంగా ఉండటం, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా ఉండటంతో ఇతర దేశాల నుంచి వలసలు బాగా పెరిగిపోయాయి. గతంలో వారికి సాదర స్వాగతం లభించేది. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. చాలా దేశాలలో "స్థానికులకే ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు దక్కాలి" అనే నినాదంతో నిరసనలు, ఉద్యమాలు ఊపందుకుంటున్నాయి.లండన్ నగర కేంద్రంలో వలసదారుల వ్యతిరేకంగా భారీ ఆందోళన జరిగింది. వేలాది మంది ప్రజలు పాల్గొన్న ఈ నిరసనలో, ప్రభుత్వం విధానాలను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. యూరప్‌లో వలసదారులపై పెరుగుతున్న వ్యతిరేకత మరోసారి స్పష్టమవుతోంది. యూనైటెడ్ కింగ్ డమ్ (బ్రిటన్) రాజధాని లండన్ లో అనూహ్య రీతిలో చోటు చేసుకున్న నిరసన ఇప్పుడు ప్రపంచాన్ని ఆకర్షిస్తోంది. యూకే చరిత్రలోనే అతి పెద్ద నిరసనగా దీన్ని అభివర్ణిస్తున్నారు. వలసలకు వ్యతిరేకంగా చేపట్టిన ర్యాలీలో లండన్ రోడ్లపైకి 1.10 లక్షల మంది వచ్చి నిరసన తెలిపారు. దీనికి వ్యతిరేకంగా స్టాండ్ అప్ టు రేసిజిమ్ పేరుతో మరో నిరసన జరిగింది.లండన్ లో ఈ నిరసనకు వలసలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న కార్యకర్త టామీ రాబిన్సన్ ఆధ్వర్యంలో యునైట్ ది కింగ్ డమ్ పేరుతో ఈ ప్రదర్శనను నిర్వహించారు. ఈ ప్రదర్శనల్లో అమెరికా.. ఇజ్రాయెల్ జెండాల్ని కొందరు నిరసనకారులు ప్రదర్శించారు. అంతేకాదు.. యూకే ప్రధాని కీర్ స్టార్మర్ విధానాల్ని తప్పుపడుతూ నినాదాలు చేశారు. వలసల్ని వెంటనే వెనక్కి పంపేయాలంటూ వలసలకు వ్యతిరేకంగా నినాదాలు రాసి ఉన్న ప్లకార్డుల్ని పెద్ద ఎత్తున ప్రదర్శించారు. ఈ నిరసనల్లో పాల్గొన్న వారిలో కొందరు మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ అనే క్యాప్షన్ ఉన్న టోపీల్ని ధరించటం గమనార్హం.ఇటీవల కాలంలో బ్రిటన్ కు అక్రమ వలసలు భారీగా పెరిగాయి. ఒక అంచనా ప్రకారం ఈ ఏడాది ఇప్పటివరకు 28 వేల మందికి పైగా వలసదారులు పడవల ద్వారా బ్రిటన్ కు చేరుకున్నట్లుగా కొన్ని రిపోర్టులు చెబుతున్నాయి. ఇలా వలసలు పెద్ద ఎత్తున చేరుకోవటంపై స్థానిక జనాభా ఆగ్రహంతో ఉన్నారు. అంతేకాదు.. వలసల్ని ప్రభుత్వం హోటళ్లలో ఉంచటాన్ని తప్పు పడుతున్నారు. అక్రమ వలసలు దేశానికి భారంగా మారినట్లుగా యాంటీ ఇమిగ్రేషన్ నిరసనకారులు మండిపడుతున్నారు.ఈ ర్యాలీకి నాయకత్వం వహించిన టామీ రాబిన్ సన్ కు ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ లాంటి ప్రముఖుల మద్దతు ఉందన్న వార్తలు వస్తున్నాయి. వలసదారులు దేశ వనరుల్ని వాడేస్తున్నారని.. స్థానిక ఉద్యోగాల్ని కొల్లగొడుతున్నట్లుగా నిరసనకారులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే బ్రిటన్ ఆర్థికవ్యవస్థ తీవ్రకష్టాల్లో ఉంటే.. అక్రమ వలసదారులు దేశానికి భారంగా మారటమేకాదు.. తమ జాతీయ గుర్తింపు.. సాంస్కృతి విలువలు ప్రమాదంలో పడుతున్నట్లుగా భావిస్తున్నారు. నిరసనకారులకు నాయకత్వం వహిస్తున్న టామీ రాబిన్సన్ జర్నలిస్టుగా పని చేస్తున్నారు.వలసలకు వ్యతిరేకంగా నిరసనలు తెలుపుతున్న వారికి వ్యతిరేకంగా "స్టాండ్ అప్ టు రేసిజమ్" పేరుతో నిరసన చేపట్టారు. ఇందులో కేవలం 5 వేల మంది మాత్రమే పాల్గొన్నారు. వీరు తమ నిరసనలు తెలిపే వేళలో చేసిన రచ్చ అంతా ఇంతా కాదు. పోలీసుల ముందస్తు జాగ్రత్తల కారణంగా ఈ రెండు వర్గాలు ఒకరి ఎదుట మరొకరు పడకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. పోటాపోటీగా నిరసనలు నిర్వహించిన నిరసనకారులు ఎదురుపడి ఉంటే పెద్ద సమస్యగా మారటమే కాదు శాంతిభద్రతల సమస్య ఉత్పన్నమయ్యేదని చెబుతున్నారు.స్టాండ్ అప్ టు రేసిజమ్ పేరుతో నిరసనలు తెలిపిన ఐదువేల మంది సమూహం పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వీరిని చెదరగొట్టేందుకు పోలీసులు ప్రయత్నించగా.. వారిపై వాటర్ బాటిళ్లు.. ప్లకార్డులతో దాడికి పాల్పడ్డారు. ఈ అల్లర్లతో దాదాపు 26 మంది పోలీసు అధికారులు గాయపడగా.. వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెబుతునారు. ఈ అల్లర్లకు కారణమైన వారిలో పాతిక మందిని పోలీసులు అరెస్టు చేసినట్లుగా తెలుస్తోంది. అల్లర్లలో పాల్గొన్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోనున్నట్లుగా పోలీసు ఉన్నతాధికారులు స్పష్టం చేస్తున్నారు. వలసలకు వ్యతిరేకంగా యూకే చరిత్రలో ఇప్పటివరకు ఎప్పుడూ లేని రీతిలో నిర్వహించిన ఈ భారీ ర్యాలీ రానున్న రోజుల్లో తీవ్రమైన రాజకీయ పరిణామాలకు కారణమవుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. విదేశాల నుంచి వచ్చిన వలసదార్లు, ప్రధానంగా భారతీయులకు వ్యతిరేకంగా ఆదివారం ఆస్ట్రేలియాలోని పలు నగరాల్లో ప్రదర్శనలు జరిగాయి. ఒక ప్రణాళిక ప్రకారం 'మార్చ్ ఫర్ ఆస్ట్రేలియా' పేరుతో ఈ ప్రదర్శనలను నిర్వహించారు. భారతీయుల వలసలు దేశ సంస్కృతికి ముప్పు కలిగిస్తున్నాయని నిర్వాహకులు ఆరోపించారు. ఇది 'కొత్త సంస్కృతి స్థాపన'కు దారి తీస్తుందని అభిప్రాయపడ్డారు. 100 ఏళ్లలో వచ్చిన గ్రీకులు, ఇటాలియన్ల కన్నా అయిదేళ్లలో వచ్చిన భారతీయుల సంఖ్యే అధికంగా ఉందని విమర్శించారు. వలసదార్ల కారణంగా ఇళ్ల కొరత ఏర్పడిందని, ఉద్యోగ భద్రత తగ్గిందని, జీవన ప్రమాణాలు, పర్యావరణం, జాతీయ గుర్తింపునకు ముప్పు ఏర్పడిందన్నారుఐరోపాలో ఈ సెగ మరింత తీవ్రంగా ఉంది. లండన్ వీధుల్లో ఏకంగా లక్షన్నర మంది వలసలకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలో పాల్గొనడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. జర్మనీ, డబ్లిన్, వార్సా వంటి నగరాల్లోనూ ఇదే తరహా ఆందోళనలు జరిగాయి. ఈ పరిణామాలన్నీ విదేశాల్లో విద్య, ఉద్యోగాల కోసం వెళ్లే భారతీయులపై ప్రతికూల ప్రభావం చూపుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కేవలం ఆర్థిక భద్రతే కాకుండా, సామాజిక భద్రత కూడా కరవయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ వలస వ్యతిరేక నిరసనలు ముదిరితే, భారతీయులే లక్ష్యంగా జాతి విద్వేష దాడులు జరిగే ప్రమాదం లేకపోలేదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే, ఇంత జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం దౌత్యపరంగా గట్టి చర్యలు తీసుకోవడంలో విఫలమైందని రాజకీయ విశ్లేషకులు విమర్శిస్తున్నారు. కేవలం సూచనలు, సలహాలకే పరిమితం కాకుండా, ఆయా దేశాలతో చర్చించి భారతీయుల భద్రతకు భరోసా కల్పించడంలో విదేశాంగ శాఖ విఫలమైందని వారు అభిప్రాయపడుతున్నారు.

# మోడీకి ట్రంప్ కాల్...

## బర్త్ డే విషెస్ చెప్పిన అమెరికా ప్రెసిడెంట్



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17,** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఫోన్ చేసి 75వ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. దీనికి ప్రధాని మోదీ అధ్యక్షుడు ట్రంప్‌నకు కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల ట్రంప్ సుంకాల తర్వాత, భారత్-అమెరికా మధ్య సంబంధాలలో కొంత ఉద్రిక్తత నెలకొంది. కానీ ఇప్పుడు ఈ ఉద్రిక్తత నెమ్మదిగా తొలగిపోతోంది. రెండు దేశాల మధ్య సంబంధాలు ఇప్పుడిప్పుడే తిరిగి గాడిన పడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ట్రంప్ ఫోన్ కాల్ ప్రాధాన్యత సంతరించుకుంది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఫోన్ చేసి 75వ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. దీనికి ప్రధాని మోదీ అధ్యక్షుడు ట్రంప్‌నకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని మోదీ ట్వీట్ చేస్తూ, "ధన్యవాదాలు నా మిత్రమా, నా 75వ పుట్టినరోజు సందర్భంగా మీ ఫోన్ కాల్, శుభాకాంక్షలకు ధన్యవాదాలు. మీలాగే, నేను కూడా భారతదేశం-అమెరికా ప్రపంచ భాగస్వామ్యాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లడానికి పూర్తిగా కట్టుబడి ఉన్నాను. ఉక్రెయిన్ వివాదానికి శాంతియుత పరిష్కారం కోసం మీరు చేస్తున్న చొరవకు మేము మద్దతు ఇస్తున్నాము." అంటూ ప్రధాని మోదీ పేర్కొన్నారు.ట్రంప్ సుంకాల తర్వాత, భారత్-అమెరికా మధ్య సంబంధాలలో కొంత ఉద్రిక్తత నెలకొంది. కానీ ఇప్పుడు ఈ ఉద్రిక్తత నెమ్మదిగా తొలగిపోతోంది. రెండు దేశాల మధ్య సంబంధాలు ఇప్పుడిప్పుడే తిరిగి గాడిన పడుతున్నాయి. మంగళవారం (సెప్టెంబర్ 16) భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంపై చర్చించారు. చర్చల తర్వాత, దీనిపై భారతదేశ ప్రకటన కూడా వచ్చింది. ప్రతిదీ సానుకూలంగా ఉందని భారత్ సర్కార్ తెలిపింది. భారతదేశంతో ఒప్పందంలో ఎటువంటి అడ్డంకులు ఉండవని అటు అమెరికన్ చీఫ్ నెగోషియేటర్ బ్రెండన్ లించ్ హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో భారత అదనపు కార్యదర్శి రాజేష్ కూడా పాల్గొన్నారు. వాణిజ్య భాగస్వామ్యం, ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన ముఖ్యమైన అంశాలపై సమావేశంలో చర్చించారు. మంగళవారం జరిగిన ఈ సమావేశంలో, నవంబర్ నాటికి ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం మొదటి దశను పూర్తి చేయడంపై ఇరుపక్షాలు చర్చించాయి. దీంతో పాటు, ఆరవ రౌండ్ చర్చలు ఎప్పుడు ప్రారంభమవుతాయి. ఏ అంశాలపై చర్చించాలో కూడా నిర్ణయించారు.భారతదేశంపై 50 శాతం సుంకం విధించిన తర్వాత రెండు దేశాల మధ్య సంబంధాలు క్షీణించాయి. వాస్తవానికి, భారతదేశం రష్యా నుండి చమురు కొనుగోలు చేయకూడదని అమెరికా కోరుకుంది. ఇటీవల దీనిపై అభ్యంతరాలు వ్యక్తం చేసింది. భారతదేశం రష్యా నుండి చౌకగా చమురు కొనుగోలు చేసి దాని నుండి భారీ లాభాలను ఆర్జిస్తోందని అమెరికా చెప్పింది. దీనిపై భారతదేశం తీవ్రంగా స్పందించింది. దీని తర్వాత, రెండు దేశాల మధ్య కొంతకాలంగా ఉద్రిక్తతలు పెరిగాయి.

## అటెండన్స్ పక్కా చేసిన సీబీఎస్ఈ




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17,** సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు తాజాగా కీలక మార్గదర్శకాలను జారీ చేసింది. బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించే 10, 12 తరగతుల బోర్డు పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల అర్హత నిబంధనలను మరింత కఠినతరం చేస్తూ ప్రకటన వెలువరించింది. కఠినమైన విద్యా పనితీరు, కనీస అటెండెన్స్ లేకుండా ఏ విద్యార్థి పరీక్షలు రాయడానికి వీలులేదంటూ స్పష్టం చేసింది. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ పరిధిలోని సీబీఎస్ఈ ఈ మేరకు నూతన మార్గదర్శకాలను జారీ చేసింది. జాతీయ విద్యా విధానం 2020కి జవాబుదారీతనం, క్రమశిక్షణ, సరైన అమలును నిర్ధారించడానికి వీటిని జారీ చేసింది. రెగ్యులర్ తరగతులకు హాజరు కాకుండా నమోదు చేసుకునే డమ్మీ విద్యార్థులు, తగిన సౌకర్యాలు లేకుండా అనుమతి లేని సబ్జెక్టులను అందించే పాఠశాలలు, ఇంటర్నల్ అసెస్‌మెంట్‌కు హాజరుకాని విద్యార్థుల కోసం వీటిని తీసుకువచ్చినట్లు బోర్డు పేర్కొంది.

బోర్డు నూతన మార్గదర్శకాలు ఇవే..

సీబీఎస్ఈ అధికారికంగా పదవ తరగతి, పన్నెండో తరగతిని రెండేళ్ల ప్రోగ్రామ్‌లుగా పరిగణిస్తున్నట్లు ప్రకటించింది. అంటే తొమ్మిదవ తరగతి, పదో తరగతి కలిసి 10వ తరగతి పరీక్షకు పూర్తి కోర్సుగా ఏర్పడతాయి. అలాగే 11వ తరగతి, పన్నెండో తరగతి కలిసి 12వ తరగతి పరీక్షకు పునాదిగా నిలుస్తాయి. బోర్డు తరగతుల్లో తీసుకున్న ఏదైనా సబ్జెక్టు వరుసగా రెండు సంవత్సరాలు చదివి ఉండాలి.

ఆలస్యంగా చేరడం లేదా ఫౌండేషన్ తరగతులను దాటవేసే విద్యార్థులు బోర్డు పరీక్షలకు అనర్హులు.

బోర్డు పరీక్షలకు అర్హత సాధించాలంటే విద్యార్థుల కనీస హాజరు 75 శాతం కలిగి ఉండాలి. ఈ మేరకు పాఠశాలలు రోజువారీ రిజిస్టర్లను నిర్వహించాల్సి ఉంటుంది.

వైద్యపరమైన అత్యవసర పరిస్థితులు, జాతీయ స్థాయిలో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం వంటి తీవ్రమైన పరిస్థితులలో మాత్రమే 25 శాతం వరకు హాజరు మినహాయింపు ఉంటుంది. అయితే తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డాక్యుమెంటేషన్ ఉండాలి.హాజరు తక్కువగా ఉండి, సరైన కారణాలు లేని విద్యార్థులు రెగ్యులర్ అభ్యర్థులుగా నమోదు చేసుకున్నారా? లేదా? అనే దానితో సంబంధం లేకుండా అనర్హులుగా గుర్తిస్తారు.

ఔఇఖ-2020 ప్రకారం అంతర్గత మూల్యాంకనాలు ఇకపై ఐచ్ఛిక యాడ్-ఆన్ కాదు. ఇంటర్నర్ అసెస్‌మెంట్ (అంతర్గత మూల్యాంకనం) రెండు సంవత్సరాల పాటు నిర్వహించబడుతుంది.

పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరు కాని విద్యార్థులు ఈ మూల్యాంకనాలను కోల్పోవల్సి ఉంటుంది.

అంతర్గత మూల్యాంకన రికార్డులు లేకుండా, సీబీఎస్ఈ ఫలితాలను ప్రకటించదు. అటువంటి విద్యార్థులు థియరీ పరీక్షలకు హాజరైనప్పటికీ 'ఎసెన్షియల్ రిపీట్' విభాగంలో ఉంచబడతారు.

పదవ తరగతి విద్యార్థులు తప్పనిసరి ఐదు సబ్జెక్టులకు అదనంగా మరో రెండు సబ్జెక్టులను ఎంచుకోవచ్చు.

పన్నెండో తరగతి విద్యార్థులు ఒక అదనపు సబ్జెక్టును మాత్రమే తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. రెండేళ్ల ప్రోగ్రామ్ అంతటా వీటిని చదవవల్సి ఉంటుంది.

ఉపాధ్యాయులు, సీబీఎస్ఈ స్కూల్ అధికారిక అనుమతి లేకపోతే విద్యార్థులు ప్రధాన లేదా అదనపు పేపర్ల సబ్జెక్టులను నమోదు చేసుకోవడానికి అనుమతి ఉండదు.

గతంలో అదనపు సబ్జెక్టులను ఎంచుకున్న విద్యార్థులు కంపార్ట్‌మెంట్ లేదా ఎసెన్షియల్ రిపీట్ కేటగిరీలలో ఉంచబడిన వారు ప్రైవేట్ అభ్యర్థులుగా పరీక్ష రాయాల్సి ఉంటుంది.

నిర్దేశించిన రెండేళ్ల అధ్యయనం, హాజరు నిబంధనలను పాటించని విద్యార్థులు ప్రైవేట్ అభ్యర్థులుగా అదనపు సబ్జెక్టులను ఎంచుకోవడానికి అనర్హులు.

రెండేళ్ల తరగతి గది అభ్యాసం, తప్పనిసరి హాజరు, నిరంతర అంతర్గత మూల్యాంకనంతో అనుసంధానించడానికి సీబీఎస్ఈ 360-డిగ్రీల విధానాన్ని అమలు చేస్తోంది. ఈ సంస్కరణలు ఔఇఖ-2020కి అనుగుణంగా ఉన్నాయి. ఇది బట్టీ విధానం, పరీక్ష-కేంద్రీకృత అభ్యాసం కంటే సమగ్రమైనది. సంవత్సరం పొడవునా మూల్యాంకనానికి ప్రాధాన్యత ఇస్తుంది.

## అక్టోబరు 1 నుంచి రైల్వే కొత్త నిబంధనలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17, తక్కువ ఖర్చులో సుదూరం ప్రయాణించడానికి రైలు ప్రయాణమే ఉత్తమమైన మార్గం. కొన్ని ప్రాంతాల్లో కేవలం రైలు ప్రయాణాలపైనే ఆధారపడతారు. ఎందుకంటే ఈ ప్రయాణంలో ఎలాంటి అలసట ఉండదు. అంతేకాకుండా చార్జీలు కూడా తక్కువగా ఉంటాయి. ఎంత దూరమైనా వెళ్లే అవకాశం ఉంటుంది. అయితే రైలు ప్రయాణం చేసే సమయంలో రైల్వే బోర్డ్ విధించే నిబంధనలను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికే ఎన్నో రకాల నియమాలను రైల్వే బోర్డ్ ప్రవేశపెట్టింది. ముఖ్యంగా టికెట్ల బుకింగ్ విషయంలో ఎప్పటికప్పుడు కొత్త నిబంధనలను తీసుకొస్తుంది. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇవి అక్టోబర్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి. సాధారణంగా రిజర్వేషన్ టికెట్ బుక్ చేసుకోవడానికి మూడు నెలల ముందే సెర్చ్ చేస్తూ ఉండాలి. ఈ సమయంలో ఏ ట్రైన్ అవైలబుల్ ఉందో దానిని సెలెక్ట్ చేసుకుని బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. తిరుపతి, ముంబై, ఢిల్లీ వంటి ముఖ్యమైన ప్రాంతాలకు నిత్యం ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. దీంతో ఈ రూట్లో ఎప్పుడూ టికెట్ల డిమాండ్ ఉంటుంది. ఆయా రూట్లో రిజర్వేషన్ టికెట్స్ రిలీజ్ చేసిన వెంటనే బుకింగ్ అయిపోతాయి. అయితే కొందరు అక్రమార్కులు కొన్ని సాఫ్ట్వేర్ల ద్వారా ఈ టికెట్లను బుక్ చేసి బ్లాక్ లో అమ్ముకుంటున్నారు. దీంతో సాధారణ ప్రయాణికులు వీటిని దక్కించుకునే అవకాశం లేకుండా పోయింది.అయితే ఈ సమస్యను గుర్తించిన రైల్వే బోర్డ్ తాజాగా కొత్త నిబంధనలను తీసుకొచ్చింది. ఎవరైతే రైల్వే టికెట్ బుక్ చేసుకుంటారో.. వారి ఆధార్ అతెంటికేషన్ తప్పనిసరిగా చేసింది. అంటే ప్రయాణికులు ఎవరైనా ఎఖీఆఅ ద్వారా టికెట్ బుక్ చేసుకోవాలని అనుకుంటే తమ ఆధార్ను వెరిఫై చేయాల్సి ఉంటుంది. ఈ నిబంధన ఇప్పటివరకు తత్కాల్ టికెట్లకు ఉంది. ఇప్పుడు కొత్తగా రిజర్వేషన్ టికెట్లకు కూడా వర్తింపజేయనున్నట్లు తెలుస్తోంది. దీని ద్వారా సాధారణ ప్రయాణికులు సైతం సొంతంగా టికెట్ బుక్ చేసుకుని అవకాశం ఉంటుంది. ఈ నిబంధన అక్టోబర్ 1 నుంచి అమల్లోకి రానున్నట్లు రైల్వే బోర్డు తెలిపింది.ఉదాహరణకు తిరుపతికి వెళ్లాలని అనుకునే వారు 60 రోజుల ముందే టికెట్ బుక్ చేసుకోవాలనుకుంటే.. తమ ఆధార్ ను తప్పనిసరిగా వెరిఫై చేసుకోవాల్సి ఉంటుంది. దీంతో కొందరు ట్రావెల్స్ ఏజెన్సీలు టికెట్లను పక్కదారి పట్టించే అవకాశం ఉండదు. అంతేకాకుండా సాధారణ ప్రయాణికులు సైతం నేరుగా టికెట్ బుక్ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ప్రస్తుతం రిజర్వేషన్ టికెట్ బుకింగ్ లో ఆధార్ అథెంటికేషన్ లేకపోవడంతో కొంతమంది ఎక్కువగా టికెట్స్ బుక్ చేసుకుని ఇతరులకు బ్లాక్ లో అమ్ముతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ సమస్యలను నివారించడానికి కొత్తగా ఈ నిబంధనలు తీసుకొచ్చింది.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

## ఎల్బీనగర్ లో ఘనంగా శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు

**తెలుగు వెలుగు సెప్టెంబర్ 17**
ఎల్బీనగర్ నియోజకవర్గం లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి



దేవాలయ ఆవరణలో బుధవారం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి యజ్ఞ మహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివప్రకాష్ హాజరై విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులతో కలిసి ర్యాలీలో పాల్గొని జెండాను ఆవిష్కరించారు. అనంతరం సంఘం సభ్యులతో ప్రత్యేక పూజలు చేసి, స్వామివారిని దర్శించుకున్నారు.

## ఆప్కారి శాఖలో ఎగిరిన మువ్వన్నెల జెండ



**జహీరాబాద్ సామాజిక తెలంగాణ ప్రతినిధి సెప్టెంబర్ 17.**
జహీరాబాద్ నియోజకవర్గంలో ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని ఆప్కారి కార్యాలయంలో బుధవారం నాడు జాతీయ జెండాను ఆ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు ఈ సందర్భంగా నిజాం నవాబుల దాస్య శృంక లాల. నుండి విముక్తి పొందిన తెలంగాణ అభివృద్ధి సాధిస్తూ వస్తుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆప్కారి శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పతాకావిష్కరణ



**అమీర్పేట్ (తెలుగు వెలుగు ప్రతినిధి ) సెప్టెంబర్ 17**
తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు ఎల్లంకి కిరణ్ గౌడ్ మరియు రైసింగ్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో బి కే కూడా మణికంఠ మెడికల్ హాల్ చౌరస్తాలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొడ్డు శ్రీనివాస్ గౌడ్, కొత్తపల్లి శంకర్ గౌడ్, ప్రభు గౌడ్ మురళి గౌడ్, బిక్షపతి గౌడ్, నంద కిషోర్ గౌడ్ శ్రవణ్ కుమార్ రామ కృష్ణ కిషోర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మాజీ ఎంపీపీ మణికొండ రంగయ్య జన్మదిన వేడుకలు

### పాల్గొన్న అందె బాబయ్య బీజేపీ షాద్ నగర్ ఇంచార్జి

ఈ రోజు షాద్ నగర్ పట్టణంలోని వారి స్వగృహంలో వారి జన్మదిన సందర్భంగా వారికి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కక్కునూరు వెంకటేష్ గుప్తా ,డాక్టర్ టంగుటూరి విజయకుమార్, చంది మహేందర్ రెడ్డి, అశోక్ గౌడ్ ,అత్తాపూర్ మహేందర్ రెడ్డి, పద్మ కృష్ణయ్య, కావలి యాదయ్య తదితరులు పాల్గొన్నారు..



# మియాపూర్‌లో గోశాలను కూల్చిన హైడ్రా...

### మండిపడుతున్న హిందూధర్మిక సంస్థలు...
### హిందువులంటే అంత అలస...
### హైడ్రా ఎవరి కోసం పుట్టింది పేదల ఇల్లు కూల్చడానిక...

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి**
మియాపూర్ డైనమిక్ కాలనీలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న ఒక గోశాలను బుధవారం ఉదయం హైడ్రా సిబ్బంది కూల్చివేశారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కాలనీలోని ఎమినిటీస్ స్థలంలో ఏర్పాటు చేసిన ఓ గోశాలను నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారని హైడ్రా అధికారులు కూల్చివేసినట్లు కాలనీవాసులు తెలిపారు. హైడ్రా వ్యవహారాన్ని పలు హిందూ ధార్మిక సంస్థలు తీవ్రంగా ఖండించాయి. ఓవైసీ సోదరులు చెరువు నడిబొడ్డున కళాశాల నిర్మించుకొని దందా చేస్తుంటే బీరాలు పలికిన హైడ్రా కమిషనర్ గోమాతలు ఆశ్రయం పొందుతున్న కేంద్రాలను కూల్చివేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. ప్రత్యామ్నాయ మార్గాలు చూపకుండా నిర్మాణాలు కూల్చివేయడం అమానుషమని అన్నారు. దేవాలయాన్ని ఆనుకొని ఏర్పాటైన గోశాలను ఎలా కూలుస్తారని, రోడ్డున పడ్డ గోమాతల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. మరో వర్గం వారి వ్యాపార కేంద్రాలను వదిలేసిన హైడ్రా హిందువుల ఆధ్యాత్మిక కేంద్రాలను టార్గెట్ చేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. గోశాలల విషయంలో హైడ్రా పునరాలోచించుకోవాలని ఇతవు పలికారు.





# ఇరిగేషన్ కార్యాలయంలో ఎగిరిన మువ్వన్నెల జెండా

**జహీరాబాద్, తెలుగు వెలుగు ప్రతినిధి, సెప్టెంబర్ 17:**
ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జహీరాబాద్ ఇరిగేషన్ డివిజన్ కార్యాలయం లో బుధవారం నాడు జాతీయ జెండాను ఆ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయ్ కుమార్ ఎగురవేశారు. ఈ సందర్భంగా నిజాం నవాబుల దాస్య శృంఖలాల నుండి విముక్తి పొందిన తెలంగాణ అనితర సాధ్యమైన అభివృద్ధి సాధిస్తూ వస్తుందని పేర్కొన్నారు. ఎంతోమంది త్యాగధనులు సమాకూర్చి పెట్టిన తెలంగాణను ఇరిగేషన్ శాఖ అధికారులు కార్యోన్ముఖులై పని చేయాల్సిన అవసరం ఉందని ఇ ఇ విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మొగుడంపల్లి, జహీరాబాద్, రాయికోడ్, ఝరాసంగం, న్యాల్కల్ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు సుజాత, రేఖ, రాజ్యలక్ష్మి, భార్గవి, జనార్దన్ రావు, మొగుడంపల్లి ఏ ఇ లు జగన్నాధం, లలిత, అయూబ్ జహీరాబాద్ ఏ ఇ లు జానకిరామ్, రవీందర్, శ్రీనివాస్, పాండు ఝరాసంగం ఏ ఇ లు తేజశ్రీ, శ్రీలత, సాయికృష్ణ, న్యాలకల్ ఏ ఇ లు కార్తీక్, అలేఖ్య రాయికోడ్ ఏ ఇ లు అంజయ్య, వెంకన్న, దీపిక డి బి సెక్షన్ నుండి చందన, లావణ్య, అనిరుధ్, ఏ బి సెక్షన్ నుండి సూపరింటెండెంట్ వెంకటరెడ్డి, అనిల్ కుమార్, గిరి, విజయ్, గంగాధర్, శంకర్, తులసి, బషీర్, జూనియర్ అసిస్టెంట్ లు శంకర్, శివరాజ్, రామారావు, వర్క్ ఇన్స్పెక్టర్ జహీర్, నర్సిములు, ప్రసాద్,రఘు, నవాజ్, ఆఫీస్ సబార్డినేట్ లు దయాకర్, ప్రవీణ్, వాసిమ్,మోహన్ లస్కర్లు సుశీల, ఈరమ్మ, యాస్మిన్, అంజన్న, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు




# షాపూర్ నగర్ ఎక్స్ రోడ్స్‌లో నమో సంఘ్ తెలంగాణ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు

**కుత్బుల్లాపూర్(తెలుగు వెలుగు ప్రతినిధి నరేష్ ) సెప్టెంబర్ 17:**
మన ప్రియమైన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని నమో సంఘ్ తెలంగాణ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ ఎక్స్ రోడ్స్ వద్ద ఘనంగా స్వీట్లు పండ్లు పంపిణీ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు గుమికూడి "జై మోదీ జీ", "లాంగ్ లివ్ మోదీ జీ" అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాన్ని భారతీయ నమో సంఘ్ తెలంగాణ టీమ్ నిర్వహించింది. ప్రధాన అతిథులుగా బి. శ్రీకాంత్ లాల్ (నమో సంఘ్ తెలంగాణ అధ్యక్షుడు), రామ్‌కుమార్ పారిక్, రాజమౌళి,వర్మ , నాగరాజ్, రమేశ్, ఘనశ్యామ్, రాకేష్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ రాజకీయాల్లోకి కొత్త పార్టీ

**బంజారా హిల్స్ (తెలుగు వెలుగు ప్రతినిధి ) సెప్టెంబర్ 17:** తెలంగాణ రాజకీయాల్లోకి కొత్త పార్టీ ప్రవేశించింది. బీసీ రిజర్వేషన్లు, రాజ్యాధికారమే లక్ష్యంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కొత్త పార్టీని ప్రకటించారు. బుధవారం హైదరాబాద్ తాజ్ కృష్ణ హోటల్‌లో జరిగిన సభలో పార్టీ పేరును లితెలంగాణ రాజ్యాధికార పార్టీగా ఆవిష్కరించారు. బీసీల ఆత్మగౌరవమే పార్టీ ప్రధాన ఎజెండా అని మల్లన్న స్పష్టం చేశారు. రాష్ట్రంలో 90 శాతం ఉన్న బీసీలకు రాజకీయాధికారాన్ని సాధించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. జెండా ఆవిష్కరణ:పార్టీ జెండాను ఎరుపు, ఆకుపచ్చ రంగులతో రూపొందించారు. పిడికిలి, కార్మిక చక్రం, వరి కంకులు జెండాపై ప్రతిబింబించగా, ఆత్మగౌరవం అధికారం % వాటా అనే నినాదాలు పొందుపరిచారు. బీసీ మేధావి నారా గోని చేతుల మీదుగా జెండా ఆవిష్కరించారు. మల్లన్న వ్యాఖ్యలు:ఇకపై బీఫాం అడుక్కునే పరిస్థితి లేదు. అసెంబ్లీ మెట్లు ఎక్కని కులాలను అసెంబ్లీ లో కూర్చోబెడతాం. బీసీల కోసం పోరాడకపోతే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తాను" అని మల్లన్న అన్నారు. పార్టీ ప్రకటనను పెరియార్ జయంతి, విశ్వకర్మ జయంతి రోజున చేపట్టడం వెనక ప్రత్యేక ఉద్దేశ్యం ఉందని చెప్పారు. విశేషాలు:సభలో పార్టీ అధికారిక వెబ్‌సైట్‌ను యాదగిరి ముదిరాజ్ ఆవిష్కరించారు. దేశంలో తొలిసారిగా పార్టీ అధికార ప్రతినిధిగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ని నియమించినట్లు మల్లన్న ప్రకటించడం విశేషం. తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చలకు దారితీస్తుందనడంలో సందేహం లేదు.



## హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ మా నినాదం

**విశాఖ, సెప్టెంబర్ 17:** ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలని, ప్రజారోగ్యానికి ఎన్డీఏ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విశాఖలో ఏర్పాటు చేసిన స్వస్త్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో కలిసి ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ప్రధాని మోదీ ప్రసంగాన్ని లైవ్‌లో వీక్షించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "పేదల అభ్యున్నతి, మహిళల ఆరోగ్యం పై ప్రధాని మోదీ ప్రత్యేక దృష్టి పెట్టారు. మోదీ పుట్టినరోజు సందర్భంగా ఆయన సుదీర్ఘకాలం ప్రధానిగా ఉండి మంచి పాలన అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. నరేంద్ర మోదీ నాయకత్వంలో 11 ఏళ్లలో మనదేశం 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తయారైంది.

తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# శాంతినికేతన్ విద్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం

**సదాశివపేట సెప్టెంబర్ 17 తెలుగు వెలుగు ప్రతినిధి**
పట్టణం నందు శాంతినికేతన్ విద్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా విద్యాధికారి ఆదేశానుసారం సదాశివపేట పట్టణం నందు శాంతినికేతన్ విద్యాలయంలో ప్రజాపాల దినోత్సవాన్నిపురస్కరించుకొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది .పాఠశాల కరస్పాండెంట్ మాలిపటేల్ ప్రభు మాట్లాడుతూ నిజాం కాలంలో ప్రజలు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది. నిజాం రాజుల యొక్క దుర్మార్గ పాలను అంతం చేయడానికి భారతదేశ మొట్టమొదటి ఉపప్రధానమంత్రి అయిన సర్దార్ వల్లభాయ్ పటేల్ చాలా పర్యాయాలు నిజాం పాలకులకు సందేశం పంపిన ఎలాంటి స్పందన లేకపోవడంతో, భారత సైన్యం తీసుకొని హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయాలని ఆనాడు సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్ నడి ఒడ్డు పై అడుగుపెట్టగానే చేసేదేమీ లేక నిజం రాజు తెలంగాణను భారత దేశంలో విలీనం చేసిన రోజు ఈ రోజు కాబట్టి ఈరోజు మాన్యులు శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ గుండె ధైర్యాన్ని , వారిలో ఉన్న సమైక్యత భావాన్ని, నైజాంప్రాంత ప్రజల పట్ల వారికి ఉన్నటువంటి ప్రేమాభిమానాల పట్ల తెలంగాణ ప్రజలు ఎప్పుడు ఋణపడి ఉంటారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు



# త్వరలో అందుబాటులోకి 100 పడకల ఆసుపత్రి

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**మెగా హెల్త్ క్యాంప్ ను షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ప్రారంభం**

షాద్ నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్ ను షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. అనంతరం హాస్పిటల్ లో ఉన్న డాక్టర్లు, రోగులు, రోగుల బంధువులతో వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. హాస్పిటల్ కి ప్రతిరోజూ వస్తున్న ఒపీలు, రెఫరల్ కేసులు, ప్రతి నెలలో జరుగుతున్న గర్భిణీ ప్రసూతి వివరాలు తదితర వాటిపై హాస్పిటల్ సూపరింటెండెంట్ ను అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం షాద్ నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశంలో పాల్గొని ఆసుపత్రి అభివృద్ధి చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో సదుపాయాల కల్పనకై 5.31 కోట్లు మంజూరికై ప్రతిపాదనలు పంపామని తెలిపారు. త్వరలో 100 పడకల ఆసుపత్రినీ అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, తహశీల్దార్ నాగయ్య, మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ విజయలక్ష్మి, ఆసుపత్రి సూపరింటెండెంట్ విష్ణు వర్ధన్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, సీనియర్ నాయకుడు అగ్గనూర్ బస్వం, మండల అధ్యక్షులు కృష్ణా రెడ్డి, ఖదీర్, సర్వర్ పాషా, మహ్మద్ ఇబ్రహీం, శ్రీనివాస్ రెడ్డి,హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్, శంకర్, తదితరులు పాల్గొన్నారు..



# కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ ని ఘనంగా స్వాతించిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..

**పరేడ్ గ్రౌండ్స్ లో విజయవంతమైన విమోచన దినోత్సవ ఉత్సవాలు..**

**సెప్టెంబర్ 17న చరిత్రను విస్మరించిన బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు..**

**స్వాతంత్ర అమరవీరుల చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలి..**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విమోచన కమిటీ కన్వీనర్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..**

17వ సెప్టెంబర్ తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ సంస్థానం విముక్తి కోసం ఎంతో మంది వీరుల ప్రాణ త్యాగాలను స్మరించుకుంటూ ఈరోజు హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్స్ లో కేంద్రప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉత్సవాలలో ముఖ్య అతిథి గా కేంద్ర మంత్రి వర్యులు శ్రీ రాజ్ నాథ్ సింగ్ గారు, కేంద్ర సంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ గారు, బొగ్గు ఘనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, ఈటెల రాజేందర్ గారు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామ్ చందర్ రావు గారు, ఎమ్మెల్సీ అంజిరెడ్డిలతో పాటు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విమోచన కమిటీ కన్వీనర్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.సైనిక దళాలతో, కళాకారులతో విమోచన దినోత్సవ ఉత్సవాలు చాలా అద్భుతంగా జరిగాయి.ఈ సందర్భంగా నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వస్తే ఈ యొక్క హైదరాబాద్ సంస్థానానికి నిజాం నిరంకుశ పాలన రజాకార్ల ఆకృత్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి అనేకమంది అసువులు బాసారు అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన విమోచన దినోత్సవ ఉత్సవాలు ఘనంగా జరిగాయని తెలిపారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని జరపకుండా గత ప్రభుత్వాలు తెలంగాణ వచ్చిన తర్వాత బిఆర్ఎస్ కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి ఎంఐఎం ఓట్ల రాజకీయం కోసం ఎంఐఎం ను సంతృప్తి పరచడం కోసం తెలంగాణ చరిత్రను ఎవరికి తెలియకుండా సెప్టెంబర్ 17%ష్ట్ర% ను విస్మరించారని అన్నారు. ఈ తెలంగాణ విమోచన కోసం బిజెపి గత 25 సంవత్సరాలుగా ఎన్నో ఉద్యమాలను ఎన్నో పోరాటాలను చేసి లాఠీ దెబ్బలు తిన్న సంఘటనలు ఎన్నో ఉన్నాయని...కెసిఆర్ గత ప్రభుత్వ పాలనలో జాతీయ సమాఖ్య దినోత్సవంగా ఇప్పటి ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రజా పరిపాలన దినోత్సవ అంటూ అసలైన తెలంగాణ విమోచన తెలియకుండా ఓట్ల రాజాకీయాలనుచేస్తున్నారని అన్నారు. మోడీ తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించి 17 సెప్టెంబర్ తెలంగాణ విమోచన దినోత్సవం గా పెరేడ్ గ్రౌండ్లో అంగరంగ వైభవంగా జరిపిస్తున్నారని వారికి తెలంగాణ ప్రజల నుండి ధన్యవాదాలు తెలియజేస్తూ ఇప్పటికైనా ఈ ప్రభుత్వాలు చరిత్రను పాఠ్యంశాల్లో చేర్పించాలని, నేటి యువతరానికి హైదరాబాద్ చరిత్ర ను పరిచయం చేయాలని అన్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా సైనిక దళాలు మరియు తెలంగాణ సంస్కృతి ఉట్టిపడే విధంగా కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయని అన్నారు.ఇందులో భాగంగా ఆనాడు నిజాం నిరంకుశత్వానిపై పోరాటం చేసిన స్వాతంత్ర సమరయోధులను ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగా విమోచన దినోత్సవ ఉత్సవాలకు ముఖ్య అతిధిగా విచ్చేసిన శ్రీ రాజ్ నాథ్ సింగ్ గారిని శ్రీవర్ధన్ రెడ్డి ఘనంగా స్వాగతించి, 2018 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీవర్ధన్ రెడ్డి గారికి మద్దతుగా రాజ్ నాథ్ సింగ్ గారు షాద్ నగర్ కు వచ్చిన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.





# ప్రజా పాలన దినోత్సవం

**తెలుగు వెలుగు సెప్టెంబర్ 17** ఈరోజు ప్రాథమిక పాఠశాల మన్మర్రి లో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజాపాలన దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మర్పల్లి అశోక్, మాట్లాడుతూ...రాచరిక విధానాలకు స్వస్తి పలికి,తెలుగు ప్రాంత




ప్రజలు స్వేచ్ఛావాయులను పీల్చిన రోజు ఇది, భూమికోసం,భుక్తి కోసం, బానిస ప్రజల విముక్తి కోసం,తెలుగు ప్రాంత ప్రజల స్వేచ్ఛ, స్వతంత్రం కోసం అనేకమంది పోరాడి అమరులైనారు, రజాకారుల దౌర్జన్యాలును రంపాన పెట్టి,దొరల గాడీలను బద్దలు కొట్టి, ప్రజా పోరాటాలతో నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడి అఖండ భారతావనిలో తెలుగు నాడు భాగమైనా రోజు ఇది.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేడు ప్రజా పాలన దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరుగుతుందనీ తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు వెంకటమ్మ అంగన్వాడి టీచర్ చైతన్య, శ్యామలమ్మ, మల్లమ్మ, అర్జునయ్య,నగేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హ్యాపీ బర్త్ డే "రవి పటేల్"..!

**జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖ న్యాయవాది కంచి రాజగోపాల్, ఒగ్గు కిషోర్**



భారత రాష్ట్ర సమితి షాద్ నగర్ సీనియర్ నాయకుడు, కేశంపేట మాజీ ఎంపీపీ వై రవీందర్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రముఖ న్యాయవాది కంచి రాజగోపాల్, మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యులు ఒగ్గు కిషోర్ శుభాకాంక్షలు తెలిపారు. గురువారం మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్ ను ప్రత్యేకంగా కలుసుకొని పుష్ప గుచ్చాన్ని స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని రాజకీయంగా రాణించాలని వారు స్నేహపూర్వకంగా ఆకాంక్షించారు..

# ఘనంగా విశ్వకర్మ జయంతి

**శివ మారుతి గీత అయ్యప్ప మందిరం నుండి బ్రహ్మంగారి మఠం వరకు భారీ ఊరేగింపు**

**ఊరేగింపులో పాల్గొన్న పలువురు పట్టణ విశ్వకర్మలు**

భగవాన్ విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వ కర్మలు పంచదాయి వృత్తుల అందరు భగవాన్ విశ్వ కర్మను షాద్ నగర్ శివ మారుతీ దేవాలయం నుండి షాద్ నగర్ ముఖ్య కూడలి ద్వారా బ్రహ్మం గారి దేవాలయం వరకు ఊరేగింపు గా వెళ్ళటం జరిగింది. ఈ ఊరేగింపు లో చిన్న పిల్లలు ఆట పాట లతో కోలాటాలు చేస్తూ మరియు పట్టణ పెద్దలు మాజీ మున్సిపాలిటీ చైర్మన్ కొందూటి నరేందర్ అదేవిదంగా వివిధ పార్టీ ల నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో నాగులపల్లి శీను రాజు కాసోజు శివ మధు వంశీ కృష్ణ శ్రీనివాస్ చారి డిస్కో శీను శరత్ కృష్ణరవి చారి ప్రవీణ్ నాగరాజు శివ చందు సుధాకర్ చారి విజయ్ కృష్ణచారి రాజు అశోక్ చారి సురేష్ చారి విశ్వకర్మ నాయకులు తదితరులు పాల్గొన్నారు..



# ప్రమాదంలో "సిఎస్కె విల్లాస్" జీవనం





కాలుష్యపు పొగ.. కాలనీకి సెగ..

పొమ్మనలేక పొగ పెడుతున్న బింజు సారియా ఐరన్ ఫ్యాక్టరీ..

కాలుష్యపు దుమ్ముతో నానా అవస్థలు పడుతున్న కాలనీవాసులు..

శ్వాస కోస వ్యాధుల బారిన పడుతున్న పెద్దలు..

పొగ బారిపోతున్న నీరు, చెట్లు, ఇండ్లు

అవస్థల పాలవుతున్న జనాలు కంపెనీని

తరలించాలంటూ ప్రభుత్వానికి వేడుకోలు

పట్టణానికి చివరిలో ప్రశాంతమైన స్థలం.. చుట్టుపచ్చనైన చెట్లు.. చల్లని అయిన గాలి.. అన్నింటిని చూసి హాయిగా ఉందామనుకున్నారు.. లక్షలు వెచ్చించి ఇల్లు కొనుక్కున్నారు.. తీరా వెళ్ళాక తెలిసింది వాళ్లు వెళ్ళింది ప్రకృతి ఒడిలోకి కాదని.. ఆరోగ్యాలను పాడు చేసే విష కాలుష్యపు నీడలోకని.. షాద్ నగర్ పట్టణంలోని సీఎస్కె గ్రీన్ విల్లాస్ వెంచర్ ఫేస్ వన్, ఫేస్ టు, ఫేస్ త్రీ వద్ద పరిస్థితి ఇది. ఈ కాలనీ సమీపంలోనే ఉన్న బొబ్బిలి చెరువుకు అత్యంత సమీపంలో ఉన్న బింజూ సారియా స్పాంజ్ ఐరన్ పరిశ్రమ ఈ కాలనీవాసులకు నిద్రలేకుండా చేస్తుంది. ఈ పరిశ్రమ ద్వారా ఉత్పన్నం అవుతున్న కాలుష్యంతో కాలనీలో తాగే నీటిలోన, ఉతికి ఆరేసే బట్టలలోన, ఇళ్లలో, పచ్చని చెట్ల పైన, చివరికి దేవుడికి పూజించేందుకు పెంచుకున్న పూల మొక్కలకు వాటికి పూసిన పూలకు కూడా కాలుష్యం సెగ తప్పడం లేదు. దీనితో ఇళ్లలో తలుపులు వేసుకోవాల్సిన పరిస్థితిని కాలనీవాసులు ఎదుర్కొంటున్నారు. గతంలో సీఎస్కె గ్రీన్ విల్లాస్ నిర్వాహకులు ఇలాంటి సమస్యలు ఏవి చెప్పకుండా ఇళ్లను అంటగట్టారు. తీరా గృహప్రవేశం చేసిన తర్వాత గాని ఇక్కడ ఉన్న పరిశ్రమ అది అందిస్తున్న కాలుష్యం బాధలు జనాలకు తెలిసి రాలేదు. ఇప్పుడు చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా వీరి పరిస్థితి తయారయింది. ఈ పొగ కారణంగా చిన్నపిల్లలకు పెద్దవాళ్లకు ఊపిరితిత్తుల సమస్యలు, శ్వాస కోస వ్యాధులు వస్తున్నాయి. గాలి ఎటు వీస్తే అటువైపు దూసుకు వచ్చే కాలుష్యం కంటికి నిద్ర లేకుండా నానా అవస్థలు పడుతున్నారు. కాలనీవాసులంతా ముక్తకంఠంతో ఈ పరిశ్రమ పొగ నుంచి మమ్ములను రక్షించండి మహాప్రభు అంటూ వేడుకుంటున్నారు. వెంటనే కంపెనీ మూసివేయాలని డిమాండ్ చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పందించి ఈ పరిశ్రమపై చర్యలు తీసుకునేలా చూడాలని వేడుకుంటున్నారు. ఇంటి ఆవరణలో పట్టి ఉంచిన నీళ్లలో కాలుష్యం దుమ్ము పేరుకొని వాటర్ ట్యాంకులలో కాలుష్యం చేరి ప్రజలకు నానా తిప్పలు ఎదురు అవుతున్నాయి.

**రాత్రి పగలు తేడా లేకుండా కాలుష్యం**
**మీనాక్షి, కాలనీవాసి**

ఇక్కడ ఫ్యాక్టరీ మూతపడింది అని చెప్పి మాకు ఇల్లు అమ్మారు. తీరా వచ్చిన నెల రోజులకే పరిశ్రమ మొదలైంది. విపరీతమైన పొగను వదులుతూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దీనివల్ల కళ్ళు మసకబారుతున్నాయి. కాళ్లు నలుపెక్కిపోతున్నాయి. అనవసరంగా ఇక్కడ చిక్కుకుపోయామన్న భావన కలుగుతుంది. పాలకులు, అధికారులు దీనిపై చర్యలు తీసుకోవాలి. విపరీతమైన కాలుష్యంతో తమ ఆరోగ్యం దెబ్బతింటున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

**పదేళ్లుగా ఇదే పరిస్థితి..**
**రంజిత్, కాలనీవాసి**

పదేళ్లుగా ఈ కాలనీలో ఉంటున్నాం.. రోజు ఇదే పరిస్థితి. దీనివల్ల గొంతులో ఇన్ఫెక్షన్ వచ్చి ఆసుపత్రి పాలు కావలసిన పరిస్థితి ఏర్పడింది. ఇంటి మీద బట్టలు ఆరేస్తే మొత్తం నలుపెక్కి పోతున్నాయి. ఇక్కడ పచ్చదనం చెట్లు చూసి మోసపోయాం. తీరా ఇక్కడికి వచ్చాక అసలు పరిస్థితి అర్థం అయింది. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, అధికారులు స్పందించి ఫ్యాక్టరీని మూసివేయాలి. ఈ కాలుష్యం నుంచి రక్షించాలి.

**మొక్కలు నాటితే లాభమేమి..**
**శివరాం, కాలనీవాసి**

పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం మొక్కలు నాటుతోంది, కాలుష్యం నుంచి రక్షిస్తాం అంటుంది.. కానీ ఇలా పరిశ్రమల పొగ అటు పచ్చని మొక్కలను, ప్రజల ఆరోగ్యాలను పాడు చేస్తుంటే లక్ష్యం ఎలా నెరవేరుతుంది. ఫ్యాక్టరీ నిర్వహణ అత్యంత అధ్వానంగా ఉంది. కాలుష్యం బయటికి రాకుండా కనీస జాగ్రత్తలు తీసుకోవడం లేదు. వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలి. బింజు సారియా పరిశ్రమను వెంటనే ఇక్కడి నుండి ఎత్తివేయాలి.

**పెద్దలు, పిల్లలకు అనారోగ్యం..**
**రామ్మూర్తి, కాలనీవాసి**

ఇక్కడ కాలుష్యం కారణంగా నీళ్లు పూర్తిగా కలుషితమైపోతున్నాయి. నీటిని తాగిన, వాడిన అనారోగ్యం తప్పదు. ముఖ్యంగా చిన్నపిల్లలు దీనివల్ల తీవ్ర అవస్థలు పడుతున్నారు. దీనిమీద పలుమార్లు కాలనీ కౌన్సిలర్ కు, కాలనీ అధ్యక్షుడికి ఫిర్యాదులు కూడా చేశాం. ఇకనైనా ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలి. రాత్రి పడుకుని పొద్దున లేచి చూస్తే తాము ఉమ్ము వేసినా కూడా నల్లగా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు.

**కడిగిన కొద్దీ నల్లని మురుగు..**
**వెంకట్ రెడ్డి, కాలనీవాసి**

పరిశ్రమ కారణంగా కాలనీ పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. నేను ఇక్కడికి వచ్చి 9 నెలలు కావొస్తుంది. పరిశ్రమ నుంచి వస్తున్న కాలుష్యపు దుమ్ము ఇబ్బందులకు గురిచేస్తుంది. ఎంత కడిగినా క్షణాల్లో మళ్ళీ నల్లని దుమ్ము నిండిపోతుంది. నీళ్లలో కూడా దుమ్ము తేలుతుంది. ఈ కంపెనీ నుంచి మమ్ములను రక్షించాలి.

**ముక్కులోకి ,నోట్లోకి మైల..**
**రామ్మూర్తి, కాలనీవాసి**

రాత్రిపూట కిటికీలు తెరిచి పడుకుంటే చాలు తెల్లారే సరికల్లా నోట్లోకి, ముక్కుల్లోకి కాలుష్యపు మైల వెళుతుంది. దీనివల్ల తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నాం. పెద్దవాళ్ళం మా పరిస్థితి ఇలా ఉంటే చిన్నవాళ్ల పరిస్థితి ఏమిటి ఆలోచించండి. ఇకనైనా ఈ ఫ్యాక్టరీని మూసివేసి మాకు విముక్తి కల్పించండి.

**పరిశ్రమను మూసేయాల్సిందే..**
**శ్రీనివాసరెడ్డి, కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు**

పరిశ్రమ కాలుష్యం వల్ల మేము పడుతున్న ఇబ్బందులు ఎంత అంతా కాదు.. కాలనీవాసులను మొత్తంగా ఈ పరిశ్రమ పొగ వేధిస్తుంది. రోగాల బారినప్పటికీ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాం. దీనిపై పలుమార్లు ఫిర్యాదు చేసిన ఎవరూ పట్టించుకోవడం లేదు. ఈ ఫ్యాక్టరీని వెంటనే మూసివేయాలి. కాలుష్యం నుంచి కాలనీకి విముక్తిని కల్పించాలి. అధికారులు ప్రజాప్రతినిధులు వచ్చి ఇక్కడ పరిస్థితి స్వయంగా వీక్షిస్తే అర్థమవుతుందని ఆవేదన చెందారు. రోజు వస్తున్న ఈ పొగ వల్ల నల్లని దుమ్ము తన ఇళ్లలో పేరుకుపోతుందని కాలుష్యం బారిన సీఎస్కె గ్రీన్ విల్లాస్ ను కాపాడాలని శ్రీనివాస్ రెడ్డి కోరారు. త్వరలోనే బింజు సారియా పరిశ్రమపై పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు..

## జోగులాంబ గద్వాల జిల్లాలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

### ముఖ్యఅతిథిగా హాజరైన ఢిల్లి అధికార ప్రతినిది మరియు రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారులు ఏ.పి.జితేందర్ రెడ్డి



జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో ముఖ్య అథితిగా పాల్గొన్న ఢిల్లి అధికార ప్రతినిది మరియు రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారులు ఏ.పి.జితేందర్ రెడ్డి కలెక్టర్ కార్యాలయంలో జెండా ఆవిస్కరణ చేసి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలను చదివి వినిపించడం జరిగినది. ఈ కార్యక్రమానికి గద్వాల ఎం.ఎల్.ఏ. కృష్ణ మోహన్ రెడ్డి, ఆలంపూర్ ఎం.ఎల్.ఏ. విజయుడు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్.పి తదితరులు పాల్గొన్నారు..

## పధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవం



ప్రధాని నరేంద్ర మోడీ గడిచిన 11 సంవత్సరాలుగా భారతదేశ ప్రధానిగా ప్రపంచంలోనే అత్యున్నతమైన గ్లోబల్ లీడర్ గా పేరు సంపాదించి భారత దేశ కీర్తిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహనీయుడు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని స్థానిక షాద్నగర్ పట్టణంలోని శివ మారుతి ఆలయంలో మోడీ గారి పేరు మీద అర్చన మరియు పూజా కార్యక్రమాలు నిర్వహించిన బిజెపి నాయకులు మఠం ఋషికేష్, మల్చలం మురళి, హరి భూషణ్, నరసింహ తదితరులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది..

## ప్రధాని నరేంద్రమోడీ జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

### పాల్గొన్న కక్కునూరి వెంకటేష్ గుప్తా, కొత్తూరు సేవా పక్వాడ్ ఇంచార్జ్

మండల అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి, వడ్ల అరవింద్ చారి, అమ్మడాపురం రణదీర్ గౌడ్ ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి 75వ జన్మదిన సందర్భంగా కొత్తూరు టౌన్ లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా కక్కునూరు వెంకటేష్ గుప్త మాట్లాడుతూ గత 11 సంవత్సరాల్లో పరిపాలనలో దేశం యొక్క స్వరూపనే మార్చివేశారని ప్రపంచంలో భారతదేశాన్ని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చారని ఈ ఘనత నరేంద్ర మోడీ గారికి చెందుతుంది అన్నారు. ఈ సందర్భంగా అమడపుర నరసింహ మాట్లాడుతూ మోడీ అన్ని రంగాలలో దేశం ను అభివృద్ధి చేశారని అన్నారు ఈ కార్యక్రమంలో కొత్తూరు టౌన్ మాజీ అధ్యక్షుడు నాగరాజు చారి, మాణిక్యం బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు, మంగలి, రమేష్ బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు ప్రధాన కార్యదర్శి ఎనికిరాల నరసింహ గౌడ్, ప్రభు, అశోక్ గౌడ్,గణేష్ ముదిరాజ్ ప్రతాప్ రెడ్డి,బిరామోని నర్సింలు, ఎం.ప్రశాంత్, జీ.ప్రశాంత్, నరేష్,శివ, రాజేష్, మురళీ మోహన్, హన్మంత్, వరుణ్ గౌడ్,విక్రమ్ రెడ్డి,రాజేష్ గౌడ్,విక్రమ్ గౌడ్, గౌడ్,వనం శ్రీను,శేఖర్ గౌడ్, అన్నారం రాజు,హేమంత్ నాయక్,రాజా శేఖర్,సత్యం, అశోక్,వజ్రం, శ్రీనివాస్ రెడ్డి, భాను ప్రసాద్, రవితేజ, దీక్షిత్, శ్రీధర్ గౌడ్, వెంకటేష్, సాయి, శివ, శ్రీకాంత్, శ్రీకాంత్, గానోజి శ్రీధరా చారి తదితరులు పాల్గొన్నారు..



## నిరంతర ప్రజా సేవకుడు, షాద్ నగర్ భవిష్యత్తు రవీందర్ యాదవ్

### కొందుర్గులో ఘనంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వై.రవీందర్ యాదవ్ జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న పార్టీ శ్రేణులు

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కేశంపేట మాజీ ఎంపీపీ వై. రవీందర్ యాదవ్ జన్మదిన వేడుకలను ఆ పార్టీ నేతలు కొందుర్గు మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ ను కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో రవీందర్ యాదవ్ ఉన్నత పదవులు పొంది ప్రజా సంక్షేమంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. రాజకీయ నాయకుడిగా ఆయన పోషించే పాత్ర ఆదర్శనీయమని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, మండల అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, రాజ రామేశ్వర్ రెడ్డి, దర్గా రామచంద్రయ్య, రెడ్డి నర్సింలు, గోపాల్, మాణయ్య, రాములు, అబ్దుల్ కలాం, యాదగిరి, శంకర్, లక్ష్మణ్, యాదయ్య, శ్రీకాంత్, వేణు, సచిన్, మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..



## గడ్చిరోలి జిల్లాలో ఎదురుకాల్పులు ఇద్దరు మహిళ మావోయిస్టులు మృతి

**గడ్చిరోలి సెప్టెంబర్ 17**

మహారాష్ట్రలో మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఘటనలో ఇద్దరు మహిళ మావోయిస్టులు మృతి చెందారు. గడ్చిరోలి జిల్లాలో మావోయిస్టులు ఉన్నారనే సమాచారంలో భద్రతా బలగాలు తనిఖీలు చేపట్టాయి. దీంతో అక్కడ ఎదురుకాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఇద్దరు మహిళ మావోలు మృతి చెందగా.. ఘటనాస్థలంలో ఎకె-47 సహా పెద్ద ఎత్తున ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. జిల్లా అడవుల్లో భద్రతాబలగాల గాలింపు కొనసాగుతోంది.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

**నరేంద్ర మోదీ గారి 75 వ పుట్టిన రోజు సందర్భంగా రక్త దాన శిబిరం**

**బీజేపీ పార్టీ నిర్వహించిన రక్తదాన శిబిరం లో బీజేపీ నేతలు రక్తదానం**

**మోదీ గారి కోసం రక్తమే కాదు ప్రాణాలు ఇవ్వడానికైన సిద్ధమే"ఎంకనోళ్ల వెంకటేష్" బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**

భారతప్రదాని పూజ్యులు శ్రీ నరేంద్రమోది గారి 75 వ పుట్టిన రోజు సందర్భంగా ఈ రోజు షాద్ నగర్ పట్టణంలోనీ ఏబీ కాంప్లెక్స్ లో షాద్ నగర్ టౌన్ మరియు ఫరూక్ నగర్ మండలం సంయుక్తంగా నిర్వహించిన రక్తదాన శిబిరం లో బీజేపీ నేతలు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయడం చాలా సంతోషకరమని అందులో ఉడతా భక్తిగా తను కూడా రక్త దానం చేయడం తన పూర్వజన్మ సుకృతం అని బీజేపీ నాయకులు ఎంకనోళ్ల వెంకటేష్ పేర్కొన్నారుఎంకనోళ్ల వెంకటేష్ " ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రోజు భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి 75 వ పుట్టినరోజు సందర్భంగా వారి సేవ భావానికి వారి దాతృతానికి వారికి ఈ దేశం పై ఉన్న ప్రేమ అకుంఠత దీక్షకు ప్రతిఫలంగా రక్తదానం చేయడం చాలా చిన్న విషయం అని ఎన్నో సందర్భాలలో రక్త దానం చేయడం జరిగిందని కానీ ఈ రోజు నరేంద్ర మోదీ గారి పుట్టిన సందర్భంగా రక్తదానం చేయడం చాలా ప్రత్యేకమైంది అని ఆయనకోసం రక్తమే కాదు ప్రాణాలు ఇచ్చిన తక్కువే అని ఆయనకు సేవ చేసుకొనే భాగ్యం ఈ విదంగా వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారునరేంద్ర మోదీ గారు మరో శివాజీ, మరో సుభాష్ చంద్రబోస్,ఆయన ఈ దేశంలో పుట్టడం భారతావని చేసుకున్న అదృష్టం ఇలాంటి మనిషి మల్ల పుట్టాడు అని ఆయన ఉండగా ఈ దేశాని కి ఎలాంటి ముప్పు వుండదని,ప్రత్యర్థుల గుండెల్లో వణుకుపుట్టించే కర్మయోగి ఈ దేశాన్ని అగ్రగామిగా నిలబెట్టిన యోధుడు శ్రీ నరేంద్ర మోదీ గారు అని పేర్కొన్నారుఆ మహనీయుని కోసం ఎంతచెప్పినా తక్కువే ఆడంబరాలకు పోకుండా తన కన్న తల్లి అంత్యక్రియలు అనుకున్న సమయంలో పూర్తిచేసి వెంటనే అధికారిక కార్యక్రమంలో పాల్గొన్న మకుటం లేని మనిషి శ్రీ నరేంద్ర మోదీ గారు,ప్రధానిగా ఒక్క రోజు సెలవు తీసుకోకుండా నిరంతరం ప్రజా సేవే లక్ష్యంగా పని చేస్తున్న మహోన్నత మైన వ్యక్తి శ్రీ నరేంద్ర మోదీ గారు, దేశ హితమే తన ధ్యేయంగా దేశ ప్రజలే తన కుటుంబంగా ముందుకు వెళ్తున్న ప్రధాని మోదీ గారు ఆయురారోగ్యాలతో ఈ దేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలనీ వారికి మరొక్క సారి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ అందే బాబయ్య,పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, షేరీ విష్ణువర్ధన్ రెడ్డి,పిట్టల సురేష్,భూషణ్ తదితరులు పాల్గొన్నారు..




# అక్షరానికి బాసట.. ఆధ్యాత్మికతకు బాట..

**ఔదార్యానికి మారుపేరు సోమిరెడ్డి నరేందర్ రెడ్డి..**

**స్వామి ఆలయానికి రూ.11 లక్షల పైచిలుకు విరాళం..**

**జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి రూ.6 లక్షలు**

**తాజాగా ఎలికట్ట భవాని మాత దుర్గ నవరాత్రి ఉత్సవాల్లో పుష్పాలంకరణ కోసం రూ. 1,40,000**

**సేవా కార్యక్రమాలలో సోమిరెడ్డి ముందడుగు..**

అతని ఔదార్యానికి ఎల్లలు లేవు.. అతని చేతికి ఎముక లేదు.. ఇలాంటి సేవా కార్యక్రమం అయినా తానే ముందు నిలబడతాడు.. అవసరమైన సాయాన్ని అందించి ఆ కార్యక్రమాన్ని ముందుకు నడిపిస్తాడు.. తన స్వగ్రామం మొదలుకొని నియోజకవర్గం నలుమూలలా ఎక్కడ చూసినా ఆయన సేవా కార్యక్రమాలు కనిపిస్తాయి. ఆయన ఎవరో కాదు షాద్ నగర్ నియోజకవర్గం లో అందరికీ తెలిసిన సోమిరెడ్డి నరేందర్ రెడ్డి. రియల్ ఎస్టేట్ వ్యాపారిగా, సామాజిక సేవకుడిగా, కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా పేరు మోసిన ఆయన ఎక్కడ ఏ సేవా కార్యక్రమాలు జరిగిన ముందుండి నడిపిస్తుంటాడు. గతంలో ఎలికట్ట గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి రూ. 11 లక్షల పై చిలుకు విరాళంగా ఇచ్చి తన దాతృత్వాన్ని చాటాడు. అదేవిధంగా నిరుపేద విద్యార్థుల కోసం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి రూ. 6 లక్షలు విరాళంగా ఇచ్చి నిరుపేద విద్యార్థుల అక్షర యాత్రకు అండగా నిలిచాడు. తాజాగా ఎలికట్ట భవాని మాత ఆలయంలో పెద్ద ఎత్తున జరగనున్న దసరా నవరాత్రి ఉత్సవాలకు సంబంధించి అమ్మవారిని నిత్యం పూలతో అలంకరించేందుకు రూ.



1,40,000 విరాళంగా ఇచ్చారు. ఎప్పటికప్పుడు తన సేవా కార్యక్రమాల ద్వారా వార్తల్లో ఉంటున్న సోమిరెడ్డి నరేందర్ రెడ్డి పై ప్రశంసల వర్షం కురుస్తుంది.

**గతంలోనూ ఘన కీర్తి..**

గతంలో కూడా సోమిరెడ్డి నరేందర్ రెడ్డి చేపట్టిన సేవా కార్యక్రమాలు ఆదర్శంగా నిలిచాయి. ముఖ్యంగా బూర్గుల గ్రామంలో చైతన్య సేవాశ్రమంలో వృద్ధులకు మెట్లు ఎక్కడానికి పడే ఇబ్బందులను గుర్తించి లిఫ్ట్ ఏర్పాటుకు సహకరించారు. అదేవిధంగా తన స్వగ్రామంలో ఆలయ నిర్మాణానికి సహకరించడమే కాకుండా పాఠశాలలో విద్యార్థుల రక్షణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఇవి మాత్రమే కాకుండా చాలామంది విద్యార్థులకు చదువుకునేందుకు ఫీజులు చెల్లించారు. ఇక్కడ ఏ ప్రజా సంక్షేమ కార్యక్రమం జరిగిన తాను పాల్గొని తనకు తోచిన మొత్తం విరాళంగా ఇచ్చి ఆయా కార్యక్రమాలను ఆటంకం లేకుండా ముందుకు నడిపించడం ఆయన ప్రత్యేకత. గతంలో కూడా ఎలుకట్ట భవాని మాత ఆలయానికి ఆయన పలుమార్లు విరాళాలు అందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమీప బంధువు అయిన ఆయన తన సేవా కార్యక్రమాల ద్వారా తనదైన ముద్ర వేస్తూ ప్రత్యేక గుర్తింపును సాధించుకుంటున్నాడు. తన ఔదార్యంతో ప్రశంసలు అందుకుంటున్నాడు. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నరేందర్ రెడ్డి స్వయాన బంధువు కావడం విశేషం..

# అభిమాన నేత కోసం అన్నదానం

**బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రవీందర్ యాదవ్ జన్మదినం సందర్భంగా మళయాళ స్వామి ఆశ్రమంలో అన్నదానం చేసిన భీమారం వీరేశం**

**అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, బీఆర్ఎస్ నాయకులు**

అభిమాన నేత జన్మదినం రోజున అన్నదానం తన అభిమానాన్ని చాటాడు బీఆర్ఎస్ నాయకుడు భీమారం వీరేశం. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వై. రవీందర్ యాదవ్ జన్మదిన పురస్కరించుకొని షాద్ నగర్ పట్టణంలోని మళయాళ స్వామి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగానే అన్నదాన కార్యక్రమాన్ని జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మున్సిపల్ మాజీ చైర్మన్ నరేందర్ ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. రవీందర్ యాదవ్ భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదగాలని, ప్రజా నాయకుడిగా ప్రజా సేవలో భాగస్వామి కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నటరాజ్, మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, మాజీ కౌన్సిలర్లు యుగంధర్, బచ్చలి నరసింహా, పిల్లి శేఖర్, సుధీర్, జూపల్లి శంకర్, చిన్న యాదగిరి, మాజీ సర్పంచులు రాములు, చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ బిశ్వ రామకృష్ణ నాయకులు రవి యాదవ్, లంకాల రాఘవేందర్ రెడ్డి, నందిగామ శ్రీనివాస్, బాలరాజు, శివ, రాజేష్ నాయక్, రామకృష్ణ రెడ్డి, నరేష్, కృష్ణ, గుండు అశోక్, కావలి అశోక్ తదితరులు పాల్గొన్నారు..



# సంగారెడ్డిలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు.

**విశ్వకర్మ భగవాన్ సృజనాత్మకతకు ప్రతీక : మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**ప్రతి నిర్మాణం వెనుక శ్రమజీవి శక్తి ఉంది: జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**

**శిల్పులు సమాజ నిర్మాణానికి మూల స్తంభాలు: టి.జి.ఐ.ఐ.సి చైర్మన్ నిర్మలాజగ్గారెడ్డి**

**సంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ 17 తెలుగు వెలుగు ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విశ్వ శిల్పిగా, దేవ శిల్పిగా మహానగరాలను సృష్టించిన మహోన్నత కర్తగా ఆరాధించబడుతున్న శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ గారి యజ్ఞ మహోత్సవం ( జయంతి ) వేడుకలను బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ, సంక్షేమ సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహా , జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య , జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి కలిసి శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి యజ్ఞ మహోత్సవం లో పాల్గొన్నారు .ఈ సందర్భముగా మంత్రి మాట్లాడారు ఖ విశ్వకర్మ భగవాన్ మనకు సృజనాత్మకత, శిల్పకళ, కర్మనిష్ఠకు ప్రతీక. ఇంజనీర్లు, కళాకారులకు ఈ రోజు ప్రత్యేక మైన రోజు . భగవాన్ విశ్వకర్మను సృష్టికి మొదటి శిల్పి ,వాస్తుశిల్పిగా భావిస్తారు. నిర్మాణం, వాస్తుశిల్పం, శిల్పకళ, సాంకేతిక నైపుణ్యాల దేవుడిగా పరిగణిస్తారని తెలిపారు .విశ్వకర్మ పూజ రోజును శిల్పులు, ఇంజనీర్లు, కళాకారులు సాంకేతిక రంగంలో పనిచేసే వ్యక్తులకు ప్రత్యేకంగా భావిస్తారు. విశ్వకర్మ జయంతి రోజున ఫ్యాక్టరీలు, వర్క్ షాపులు , పరిశ్రమల్లో వడ్రంగి నుంచి స్వర్ణకారుడు, కమ్మరి, మేస్త్రి, శిల్పి, పూజలు చేస్తారు. ఆయన సృష్టించిన దివ్య నిర్మాణాలు, శిల్పాలు మనకు మార్గదర్శకాలు. కార్మికులు, శిల్పులు, వృత్తిదారులు విశ్వకర్మ సంప్రదాయ వారసత్వాన్ని కొనసాగిస్తూ, దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రభుత్వం ప్రతి వృత్తిదారునికి తగిన గుర్తింపు, ప్రోత్సాహం అందించడానికి కట్టుబడి ఉంది. సంక్షేమ పథకాల ద్వారా విశ్వకర్మ వర్గాల అభివృద్ధి సాధించడానికి కృషి చేస్తుంది మంత్రి పేర్కొన్నారు . జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ %-% "విశ్వకర్మ జయంతి అనేది వృత్తిదారుల, శిల్పకారుల పండుగ. సమాజ నిర్మాణంలో కార్మికుల పాత్ర అత్యంత విలువైనది. ముఖ్యంగా నిర్మాణ రంగం, యంత్రాల తయారీ రంగాల్లో పనిచేసే కార్మికుల భద్రత, సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలుతీసుకుంటున్నామన్నారు. ప్రతి ఇంటి, ప్రతి నిర్మాణం వెనుక శ్రమజీవి శక్తి ఉంటుంది. అలాంటి వృత్తిదారుల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం కోసం ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. ముఖ్యంగా నిర్మాణ రంగం, యంత్రాల తయారీ రంగాల్లో పనిచేసే కార్మికుల భద్రత, సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలుతీసుకుంటున్నామన్నారు. యువతలోనైపుణ్యాభివృద్ధి పెంపొందించుకోవాలని , వృత్తులను గౌరవించుకోవాలి. విశ్వకర్మ ఆత్మవిశ్వాసం, అందరికీ ఆదర్శం అని పేర్కొన్నారు. టి.జి.ఐ.ఐ.సి చైర్మన్ నిర్మలాజగ్గారెడ్డి మాట్లాడుతూ విశ్వకర్మ జయంతిని ప్రతి సంవత్సరం శిల్పులు, కార్మికులు, కూలీలు, సాంకేతిక రంగంలో పని చేసే వారు అత్యంత భక్తి, శ్రద్ధలతో నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని తెలిపారు. విశ్వకర్మ వృత్తిదారులు, శిల్పులు, కళాకారులు సమాజ నిర్మాణానికి మూలస్తంభాలు. వారికి అవసరమైన సౌకర్యాలు, మార్కెట్ అవకాశాలు కల్పించడమే మన లక్ష్యం. విశ్వకర్మ జయంతి స్ఫూర్తితో అందరూ కృషి, నైపుణ్యాలను పెంపొందించుకుని సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్ ,మాధురి , జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జగదీష్ , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి.అంజయ్య ,ప్రజా ప్రతినిధులు, అధికారులు ,విశ్వకర్మ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు .

## హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ మా నినాదం

**విశాఖ, సెప్టెంబర్ 17:** ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలని, ప్రజారోగ్యానికి ఎన్డీఏ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విశాఖలో ఏర్పాటు చేసిన స్వస్త్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో కలిసి ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ప్రధాని మోదీ ప్రసంగాన్ని లైవ్‌లో వీక్షించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "పేదల అభ్యున్నతి, మహిళల ఆరోగ్యం పై ప్రధాని మోదీ ప్రత్యేక దృష్టి పెట్టారు. మోదీ పుట్టినరోజు సందర్భంగా ఆయన సుదీర్ఘకాలం ప్రధానిగా ఉండి మంచి పాలన అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. నరేంద్ర మోదీ నాయకత్వంలో 11 ఏళ్లలో మనదేశం 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తయారైంది. 2038 నాటికి ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి నెంబర్ వన్ గా తయారవుతుంది. వికసిత్ భారత్ కల సాకారంతో పేదరిక నిర్మూలన మనం చూడబోతున్నాం. జీఎస్టీ సంస్కరణలతో ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుంది. అలాగే దేశానికి సమర్థవంతమైన ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ పనిచేస్తున్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుంది. తద్వారా రాష్ట్రం బాగుంటుంది. మంచి ఆరోగ్యం కోసం చక్కెర, ఉప్పు, నూనె వాడకాలను తగ్గించాలని కోరుతున్నాను.

తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# హైదర్ నగర్ లో ఘనంగా విశ్వకర్మజయంతి వేడుకలు

-విశ్వకర్మ చిత్రపటానికి పూజ చేస్తున్న హైదర్ నగర్ విశ్వకర్మ సంఘం సభ్యులు



**శేరిలింగంపల్లి- తెలంగాణ తెలుగు వెలుగు**
ప్రపంచపు తొలి వాస్తు శిల్పి, సృష్టికర్తగా పేరొందిన విశ్వకర్మ భగవానుని జయంతి వేడుకలు బుధవారం హైదర్ నగర్ లో ఘనంగా నిర్వహించారు.స్థానిక హనుమాన్ దేవాలయంలో విశ్వకర్మ చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. ఏ మేరకు అయ్యప్ప విశ్వకర్మ, ప్రభాకర్ విశ్వకర్మ లు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులకు ప్రభుత్వ పరంగా రావాల్సిన రాయితీలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో సంఘం సభ్యులు సునీల్ విశ్వకర్మ, శ్యామ్ విశ్వకర్మ, సురేష్ విశ్వకర్మ, నాగప్ప విశ్వకర్మ, ఓంకార విశ్వకర్మ, బి. అశోక్,మారుతి విశ్వకర్మ, రాజు విశ్వకర్మ, జగన్నాథ్ విశ్వకర్మ, రఘు విశ్వకర్మ, మహదేవ్ విశ్వకర్మ ఏ.అశోక్,తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను కేంద్ర మంత్రి బండి సంజయ్ తో కలసి ప్రారంభించినరాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా



**హైదరాబాద్ - సెప్టెంబర్ 17 తెలుగు వెలుగు ప్రతినిధి**
అమీర్ పేట లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను కేంద్ర మంత్రి బండి సంజయ్ తో కలసి పరిశీలించారు . హాస్పిటల్ లోని అన్ని విభాగాలు తిరిగి చికిత్స పొందుతున్న రోగులతో కలసి మాట్లాడారు.హాస్పిటల్ లో అందిస్తున్న వైద్య సేవలు , చికిత్సలపై మంత్రి దామోదర్ రాజనర్సింహా అడిగి తెలుసుకున్నారు.అనంతరం %ూూాచీ ×చీజు=చీూ×ూచీూా% సంస్థ అద్వర్యం లో నిర్వహిస్తున్న బ్లడ్ డొనేషన్ క్యాంపు ను ప్రారంభించారు . బ్లడ్ డోనార్ లకు సర్టిఫికెట్స్ లను కేంద్ర మంత్రి బండి సంజయ్ తో కలసి అందించారు.ఆసుపత్రి మెడికల్ సూపరింటె%శీ%డెంట్ తో ఆసుపత్రి లో మెరుగైన వైద్య సేవల బలోపేతం పై చర్చించారు . క్యాడర్ స్ట్రెంత్ , ప్రస్తుతం సిబ్బంది , డాక్టర్లు , నర్సింగ్ సిబ్బంది , రోగుల %×ూ , ూూ% పై చర్చించారు . ఆసుపత్రిలో మౌలిక సదుపాయాల కల్పన పై చర్చించారు.ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహా మెడికల్ సూపరింటె%శీ%డెంట్ ను ఆదేశించారు . ఈ కార్యక్రమం లో %మీూజ% అడ్డంకి దయాకర్ , హెల్త్ సెక్రటరీ డా . క్రిస్టినా , %ఐవీజు% డా.నరేంద్ర కుమార్ , %ఎవూ% కమిషనర్ డా .అజయ్ కుమార్ , డైరెక్టర్ హెల్త్ డా.రవీంద్ర కుమార్ , ఇతర వైద్య శాఖ అధికారులు పాల్గొన్నారు

# సదాశివపేట మండల్ లో విమోచన దినోత్సవం

**సదాశివపేటసెప్టెంబర్ 17 తెలుగు వెలుగు ప్రతినిధి**
సదాశివపేట మండల కేంద్రంలో జాతీయ జెండా ఎగురవేసి తెలంగాణ విమోచన దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి 1947 లో స్వాతంత్రం వచ్చిన తర్వాత ప్రత్యేక రాష్ట్రంగా హైదరాబాద్ సంస్థానంలో నిజాం ప్రభు పరిపాలిస్తు ఉన్నారు అయితే 1948లో సైనికచర్య (ఆపరేషన్ పోలో) ద్వారా హైదరాబాద్ సంతానాన్ని భారతదేశంలో విలీనం చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం కూడా భారతదేశం లో విలీనం కావడంతో పూర్తి స్వాతంత్రం లభించింది.ఈ కార్యక్రమంలో సంగం డైరెక్టర్లు రవీందర్ గోపాల్ శేఖర్ ఏవో రమేష్ ఏ ఈ ఓ లు సంఘం సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం”

**సంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ 17 తెలుగు వెలుగు ప్రతినిధి**
పోలీస్ కార్యాలయంలో ఉదయం 8:45 గంటలకు జిల్లా ఎస్.పి.పరితోష్ పంకజ్ ఐపిఎస్.జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీమాట్లాడుతూ... పోలీసు అధికారులకు, సిబ్బందికి మరియు జిల్లా ప్రజలందరికి తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. 1947 ఆగస్టు 15న భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, హైదరాబాద్ సంస్థానం నిజాం నిరంకుశ పాలనలో ఉండేది. ఆనాటి కేంద్ర హోమ్ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో చేపట్టిన ఆపరేషన్ పోలో విజయవంతమై, అప్పటి నిజాంరాజు మీర్ ఉస్మాన్ అలీఖాన్ 1948 సెప్టెంబర్ 17 సాయంత్రం 5 గంటలకు రేడియోలో ఉపన్యాసిస్తూ హైదరాబాద్ సంస్థానం..! భారత యూనియన్ లో అంతర్భాగం అని ప్రకటించడం జరిగింది. కావున ఈ రోజును మనం “తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం”గాజరుపుకుంటున్నాం అన్నారు. ప్రజాపాలన ప్రభుత్వం అనగా ప్రజలచేత, ప్రజలకొరకు ఎన్నుకోబడిన ప్రభుత్వం అని, ప్రజల సంక్షేమం కొరకు అనేక పథకాలు అమలు చేస్తూ.., ప్రతి పల్లె, ప్రతి వాడ, ప్రతి ఇంటి వరకు ప్రభుత్వ సేవలను చేరవేయడం ప్రజాపాలన ప్రధాన ధ్యేయం అని, ఇది “ప్రజల పాలన” అనే లక్ష్యాన్ని ప్రతిబింబిస్తుంది అన్నారు. ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన మొదటి రోజు ఏ విధంగానైతే సమాజ సేవ చేయాలని ఉత్సాహంగా విధులలో చేరామో, అదే ఉత్సాహం చివరి వరకు కొనసాగిస్తూ.., తెలంగాణ అభివృద్ధి చెందిన రాష్ట్రంగా నిలబెట్టడానికి,




మన వంతు కృషి చేయాలని అన్నారు. చివరగా, ఈ ప్రజాపాలన దినోత్సవం ప్రజల కోసం సేవాభావం, సమానత్వం, న్యాయం అనే విలువలను గుర్తు చేస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డి.యస్.పి. సత్తయ్య గౌడ్, ఎఆర్ డిఎస్పీ నరేందర్, అడ్మినిస్ట్రేషన్ అధికారి ఇ.కళ్యాణి, యస్.బి. ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, డి.సి.ఆర్.బి. ఇన్స్పెక్టర్ బి.రమేష్, ఐ.టి. ఇన్స్పెక్టర్స్ నాగేశ్వర్ రావ్, ప్రవీణ్ రెడ్డి, సదా నాగరాజు, ఆర్.ఐ.లు రామరావ్, రాజశేఖర్ రెడ్డి, డానియోల్, యస్.బి., డి.సి.ఆర్.బి. యస్.ఐ.లు సూపరింటెండెంట్ లు అశోక్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంతోమంది త్యాగధనుల ఫలితమే నేటి ప్రజాపాలన దినోత్సవం

**దామోదర్ రాజనర్సింహా, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి.**
**సంగారెడ్డి కలెక్టరేట్లో ప్రజా పాలన దినోత్సవం కు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి.**
**జిల్లాను అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలుపుతాం.**
**జాతీయ జెండాను ఆవిష్కరించి, జిల్లా ప్రగతి నివేదిక చదివిన మంత్రి.**



**సంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ 17 తెలుగు వెలుగు ప్రతినిధి**
అన్ని రంగాలలో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిల్పడానికి ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా అన్నారు. బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్లో జరిగిన ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా ముందుగా కలెక్టరేట్ ప్రాంగణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి ,పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి జిల్లా ప్రగతి నివేదికను చదివి వినిపించారు. ముందుగా జిల్లా ప్రజలకు మంత్రి ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఎంతోమంది త్యాగధనుల ఫలితంగా 1948 సెప్టెంబర్ 17 తెలంగాణ రాష్ట్రం (హైదరాబాద్ స్టేట్) విలీనమైనదని తెలిపారు.తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలపడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర రాజధానికి చేరువగా ఉన్న సంగారెడ్డి జిల్లాను రాష్ట్రంలోని అగ్రగామిగా అన్ని రంగాలలో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం పనిచేస్తుందని ఇందిరమ్మ ఇండ్లు, రుణమాఫీ, ఉచిత గృహ విద్యుత్తు, ఉచిత బస్సు ప్రయాణం, లాంటి అనేక రకాల సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం చేపట్టిందన్నారు. ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య, ఎస్పి పరితోష్ పంకజ్ ,టి జి ఐ ఐ సీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి డిఆర్ఓ పద్మజ రాణి, సంగారెడ్డి జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ అంజయ్య ,వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దేశంలోని ఏ మెడికల్ కాలేజీకీ లేని ప్రత్యేకత.. ఉస్మానియా మెడికల్ కాలేజీకి ఉంది

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా**

**హైదరాబాద్ సెప్టెంబర్ 17 తెలుగు వెలుగు ప్రతినిధి**
మెడికల్ కాలేజీకి అనుబంధంగా ఒకటి లేదా రెండు హాస్పిటల్స్ మాత్రమే ఉంటాయని, కానీ, ఉస్మానియా కాలేజీకి మాత్రం 10 అనుబంధ హాస్పిటళ్లు ఉన్నాయని మంత్రి గుర్తు చేశారు. ఉస్మానియా మెడికల్ కాలేజీకి ఉస్మానియా హాస్పిటల్‌తో పాటు, నీలోఫర్ హాస్పిటల్, సరోజిని దేవి కంటి ఆస్పత్రి, ఎంఎన్‌జే కేన్సర్ హాస్పిటల్, టీబీ అండ్ చెస్ట్ హాస్పిటల్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్, సుల్తాన్ బజార్ మెటర్నిటీ హాస్పిటల్, పెట్లబుర్జు మెటర్నిటీ హాస్పిటల్, ఈఎన్‌టీ హాస్పిటల్, ఫీవర్ హాస్పిటల్ అనుబంధంగా ఉన్నాయన్నారు. ఒకప్పుడు ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక ప్రాంత పేషెంట్ల ప్రాణాలను ఈ హాస్పిటళ్లే నిలిపాయని మంత్రి గుర్తు చేశారు.5 వేలకు పైగా బెడ్లతో, ఒక్కో హాస్పిటల్ ఒక్కో స్పెషాలిటీలో లక్షల మందికి వైద్య సేవలు అందిస్తున్నాయన్నారు.వివిధ ప్రత్యేకతలతో ఎంతో ముందు చూపుతో ఏర్పాటైన ఈ హాస్పిటళ్లకు, పూర్వవైభవం తీసుకొద్దామని.. ఇందుకోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని మంత్రి సూచించారు.ఈ మేరకు ఉస్మానియా మెడికల్ కాలేజీకి అనుబంధంగా ఉన్న టీచింగ్ హాస్పిటళ్ల పనితీరు, ఆయా హాస్పిటళ్లలో అత్యాధునిక వసతుల కల్పన, తదితర అంశాలపై మంత్రి దామోదర్ రాజనర్సింహా మంగళవారం, సెక్రటేరియట్‌లోని తన చాంబర్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా హాస్పిటళ్ల పనితీరు, పేషెంట్లకు అందిస్తున్న సేవలు, సాధించిన విజయాలు, సమస్యలపై అధికారులు మంత్రికి వివరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఉస్మానియాకు అనుబంధంగా ఉన్న ఒక్కో హాస్పిటల్‌కు వంద సంవత్సరాలకు పైగా చరిత్ర ఉందన్నారు.ఒకప్పుడు ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక ప్రాంత పేషెంట్ల ప్రాణాలను ఈ హాస్పిటళ్లే నిలిపాయని మంత్రి గుర్తు చేశారు.హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తూ, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ ఫణీంద్ర రెడ్డి, ఆరోగ్యశ్రీ సీఈవో ఉదయ్‌కుమార్, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నరేంద్ర కుమార్, టీవీవీపీ కమిషనర్ అజయ్‌కుమార్, అన్ని హాస్పిటళ్ల సూపరింటెండెంట్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



# పత్తి వేరుశెనగ ఉల్లి పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయాలి.

**ఎమ్మిగనూరు** ఎమ్మిగనూరు పట్టణంలో ఏఐకేఎస్ ఆధ్వర్యంలో పత్తి వేరుశనగ ఉల్లి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు హనుమంత వారి సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మిగనూరు ఆదోని మంత్రులయం పత్తికొండ కోడుమూరు



ప్రాంతాలలో పత్తి వేరుశనగ ఉల్లి పంటలు ఎక్కువగా సాగు చేశారు పండిన పంటను గిట్టుబాటు ధర ప్రభుత్వం కల్పించే ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు లేకపోతే రైతులు నష్టపోయి ఆత్మహత్యలు చేసుకుంటారు. కాబట్టే రైతులు ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది అన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించకపోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఏఐకేఎస్ పట్టణ అధ్యక్షులు అబ్బుల్లా, రాఘవ రెడ్డి, బడిషావలి, పాల్గొన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# ఇండ్లు కూల్చకండి.. చెరువులను కాపాడండి..



సంగారెడ్డి ఐఐటి, పట్టణంలోని హెచ్ఎండీఏ పరిధిలో గల 15 చెరువుల బ్యూటిఫికేషన్ కోసం బైక్ పై 30 కిలోమీటర్లు తిరుగుతూ పరిశీలించిన జగ్గారెడ్డి, నిర్మల జగ్గారెడ్డి..

**సంగారెడ్డి సెప్టెంబర్ 17 తెలుగు వెలుగు ప్రతినిధి**

రూ.2500 కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించిన జగ్గారెడ్డి..ప్రతీ చెరువు వద్ద 25 మీటర్ల కట్ట వెడల్పు, నక్లేస్ రోడ్డు, వాకింగ్ ట్రాక్, ధోభీ ఘాట్, బతుకమ్మ ఘాట్, లైటింగ్, బోటింగ్, చేపలు పట్టేందుకు తగిన సౌకర్యాలు, చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేయాలని సూచన ఇండ్లు కూల్చకండి.. చెరువులను కాపాడండి..చెరువుల సుందరీకరణ కోసం బలవంతంగా భూములు సేకరించకండి.. రైతులు ఇష్టపూర్తిగా ఇస్తే తీసుకోండి

# రెండు ప్రాణాలు బలిగొన్న యాభై వేల అప్పు

**సత్తెనపల్లి**50 వేల అప్పు ఇద్దరి ప్రాణాలు బలిగొనడమే కాకుండా మరో ఇద్దరిని ప్రాణాపాయ స్థితిలో పెట్టింది. పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం ఫణిదంలో ఈ ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన శ్రీనివాసరావు అదే గ్రామానికి చెందిన దాసరి వెంకటేశ్వర్లకు ఆరు నెలల క్రితం రూ.50వేలు అప్పుగా ఇచ్చాడు. అప్పు చెల్లించాలని కొన్ని రోజులుగా కోరుతున్నా వెంకటేశ్వర్లు ముఖం చాటేస్తున్నాడు.ఈ క్రమంలో వెంటేశ్వర్లు ఇంటి వద్దకు శ్రీనివాసరావు భార్య పూర్ణకుమారి, కుమారుడు వెంకటేశ్ వెళ్లి అప్పు చెల్లించాలని నిలదీశారు. అప్పు చెల్లించలేనంటూ వెంకటేశ్వర్లు పురుగుల మందు తాగాడు. పూర్ణకుమారి ఇంటికి వచ్చి విషయాన్ని భర్త శ్రీనివాసరావుకు చెప్పారు. వెంకటేశ్వర్లు ప్రాణాలకు ముప్పు ఉంటుందేమోనన్న భయంతో శ్రీనివాసరావు కుటుంబం మానసిక ఒత్తిడికి గురైంది. గుంటూరులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో వెంకటేశ్వర్లు ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడని తెలుసుకుని శ్రీనివాసరావు పురుగుల మందు తాగాడు. ఈ పరిమాణాన్ని ఊహించని ఆయన భార్య పూర్ణకుమారి, కుమారుడు వెంకటేశ్ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. పూర్ణకుమారి మృతదేహం లభ్యం కాగా కుమారుడి మృతదేహం కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సత్తెనపల్లి గ్రామీణ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

# ఉచిత మోగా కంటి వైద్య శిభిరం ప్రారంభం

**ఆళ్లగడ్డ** ఆళ్లగడ్డ పట్టణంలోని అమ్మవారి శాల ఆవరణలో బుధవారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దేవి శెట్టి హరీష్ బాబు ప్రారంభించారు. భారత వికాస్ భారత్ , ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. నంద్యాల ఉదయానంద హాస్పిటల్ వైద్య నిపుణులు పాల్గొని రోగులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. కంటి ఆపరేషన్లకు అర్హులైన వారిని గుర్తించి వారికి ఉచితంగా కంటి వైద్యం పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా భారత్ వికాస్ పరిషత్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ గురూజీ కార్యక్రమంలో ఉదయానంద హాస్పిటల్ కంటి డాక్టర్ రహమాన్ ఖాన్, మార్కెట్ ఎగ్జిక్యూటివ్ అశోక్ కుమార్, ఇంతియాజ్ సుమారు వందమంది కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు

# రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృతి

**నెల్లూరు**నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సంగెం మండలం పెరమన వద్ద జాతీయ రహదారిపై కారును టిప్పర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో చిన్నారి సహా ఏడుగురు దుర్మరణం చెందారు.రాంగ్ రూట్‌లో వచ్చిన టిప్పర్ వేగంగా కారును ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఢీకొట్టిన తర్వాత కారును టిప్పర్ కొద్దిదూరం లాక్కెళ్లింది. టిప్పర్ కిందకు కారు వెళ్లిపోవడంతో మృతదేహాలు నుజ్జునుజ్జయ్యాయి. కారు నెల్లూరు నుంచి కడపకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.ప్రమాదం గురించి సమాచారం అందుకోగానే పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వెల్లడించారు.

# పటాన్ చెర్వు పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖి చేసిన జిల్లా ఎస్పీ..

**డ్యూటి చాట్, స్టేషన్ రికార్డు ల పరిశీలన..**

**డైల్ - 100 కాల్స్ కు త్వరితగతిన స్పందించాలి..**

**ట్రాఫిక్ సమస్యను అదిగమించడానికి, ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ చేపట్టాలి..**

**అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి..**

**ఆన్లైన్ బెట్టింగ్స్, బెట్టింగ్ ఆప్స్ మరియు సైబర్ క్రైమ్స్ గురించి, ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. : జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.**

**పటాన్ చెర్వు సెప్టెంబర్ 17 తెలుగు వెలుగు ప్రతినిధి**

పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.ఈ సందర్భంగా స్టేషన్ రికార్డ్ లైన ఆర్డర్ బుక్, డ్యూటి రోస్టర్, పార్ట్-%ఱఱ% మ్యాప్ లను తనిఖీ చేశారు. అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. లాంగ్ పెండింగ్ కేసుల చేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, ప్రతి కేసులో నాణ్యమైన, ఇన్వెస్టిగేషన్ చేయాలని అన్నారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ఉద్యోగుల తాకిడి, స్కూల్స్, కళాశాల బస్సుల వలన అధిక ట్రాఫిక్ సమస్య ఎదురవుతుందని, దీనిని అధిగమించడానికి ఎన్ఫోర్స్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని, అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, యస్.హెచ్.ఒ కు పలు సూచనలు చేశారు.

సులభ మార్గంలో డబ్బులు సంపాధించాలనే అత్యాశతో యువత ఆన్లైన్ బెట్టింగ్స్ ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ.. సైబర్ మోసగాళ్ళ చేతిలో చిక్కి డబ్బులు కోల్పోతూ.. అప్పులు చేసి, చేసిన అప్పులను తీర్చలేక తనువును చాలిస్తున్నారని అన్నారు. గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. అధికారులు సిబ్బంది 24ి7 హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండాలని, దూర ప్రాంతాల నుండి ప్రయాణాలకు దూరంగా ఉండాలని, ముఖ్యంగా బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా ఉండాలని సూచించారు.



# విద్యార్థులకు ట్రాక్ సూట్ మరియు షూ పంపిణీ

**-ఎన్.శంకర్,మండల విద్యాధికారి,**

**సదాశివపేట సెప్టెంబర్ 17 తెలుగు వెలుగు ప్రతినిధి**

మండలంలోని ప్రాథమిక పాఠశాల మాలపహాడ్ లో విద్యార్థులకు ఎం.రవీందర్ రెడ్డి అండ్ ఫ్రెండ్స్ ట్రస్ట్ తరఫున ట్రాక్ సూట్ మరియు షూ పంపిణీ చేయడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి అవకాశాలనుసద్వినియోపరుచుకొని విద్యార్థులు కష్టపడి చదివి, భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలిపారు.ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యురాలు సుమలత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిస్వార్ధంగా తమ జీవితంలో ఇతరులకు సహాయం చేసే అవకాశం కలిగించాలని ఆ భగవంతుని ప్రార్థించాలని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండేందుకు తమ ట్రస్ట్ సహాయం చేస్తుందని తెలియజేశారు.మన సదాశిపేట మండలంలో ఎన్నో పాఠశాలకు డ్యూయల్ డెస్క్, సివిల్ వర్క్స్, వాటర్ ప్లాంట్స్ మొదలగు అవసరాలను తమ ట్రస్ట్ ద్వారా అందించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం మహేష్, ఉపాధ్యాయులువిజయరావుష్, అక్బర్, సిఆర్పిలు మల్లేశం, రాజేశ్వర్,విద్యార్థుల తల్లిదండ్రులు మరియు తదితరులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.



# విద్యుత్ ఉద్యోగుల ఆందోళన తీవ్రతరం

**తిరుపతి** రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ) ఇచ్చిన దశలవారీ ఉద్యమ పిలుపు మేరకు, తిరుపతిలోని ఏపీఎస్పీడీసీఎల్ సంస్థాగత కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద మూడవ రోజున మధ్యాహ్న భోజన సమయంలో ధర్నా కార్యక్రమం విజయవంతంగా జరిగింది.ఈ కార్యక్రమంలో డిస్కం ఐక్య కార్యాచరణ సమితి నాయకులతో పాటు సుమారు 200 మంది కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిస్కం జేఏసీ అధ్యక్షులు వి. దేవేంద్ర రెడ్డి మాట్లాడుతూ, యాజమాన్యం అనుసరిస్తున్న ఏకపక్ష వైఖరిని ఖండించారు. యాజమాన్యం తమతో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం (ఎంవోయూ) ప్రకారం ఆదేశాలు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నందుకు నిరసన తెలిపారు. అదేవిధంగా ఒప్పంద కార్మికులకు రావాల్సిన పీఆర్సీ బకాయిలను వెంటనే ఇవ్వాలని, జేఎల్ఎం గ్రేడ్-2 కార్మికులకు సాధారణ జేఎల్ఎంల మాదిరిగానే పని విధానాలు ఉండాలని, వారిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని తెలిపారు. ఒప్పంద కార్మికులకు మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా వేతనాలు ఇవ్వాలని కోరారు.1999 నుండి 2004 వరకు నియమితులైన వారికి ఈపీఎఫ్ నుండి జీపీఎఫ్ సౌకర్యం కల్పించాలని, పదవీ విరమణ చేసిన మరియు సాధారణ కార్మికులకు పరిమితులు లేని వైద్య సదుపాయం కల్పించాలని ఆయన సూచించారు. అదేవిధంగా 1993 బ్యాచ్ వారికి ఉన్న జీతభత్యాల వ్యత్యాస సమస్యను, ఓఅండ్ఎం నుండి జూనియర్ ఇంజనీర్ మరియు జూనియర్ అసిస్టెంట్ హోదాలకు పదోన్నతుల సమస్యను తక్షణమే పరిష్కరించాలని అన్నారు.డిస్కం ఐక్య కార్యాచరణ సమితి సహాధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ, కార్మికుల సాధారణ సమస్యలను మాత్రమే తాము కోరుతున్నామని, వాటిని పరిష్కరించడానికి కంపెనీ మరియు కార్మిక నాయకుల మధ్య కుదిరిన త్రైపాక్షిక ఒప్పందం ప్రకారం యాజమాన్యం నడుచుకోవాలని తెలిపారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడానికి ఖాళీగా ఉన్న పదవులను వెంటనే భర్తీ చేసి, ఉద్యోగుల పైన పని భారాన్ని తగ్గించాలని ఆయన కోరారు.డిస్కం కన్వీనర్ మురళీధర్ మాట్లాడుతూ, యాజమాన్యం కార్మిక సంఘాలకు కుదిరిన త్రైపాక్షిక ఒప్పందం మరియు ఎంవోయూ ప్రకారం వెంటనే సమస్యలపై పరిష్కారం చూపాలని, లేకపోతే రాష్ట్ర జేఏసీ ఇచ్చిన దశలవారీ ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిస్కం నాయకులు, జేఏసీ కన్వీనర్ మురళీధర్, సహాధ్యక్షులు నాగరాజు, ఉపాధ్యక్షులు ఐ. సుబ్రహ్మణ్యం, జయమణి, చలపతి, తిరుపతి జిల్లా జేఏసీ అధ్యక్షులు వెలకటూరి గోపి, అభినయ్ కార్తీక్, బాలకృష్ణ, వేణుగోపాల్, మహదేవ రెడ్డి, శశిధర్ రెడ్డి, గుణశేఖర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మణేశ్వరం సొసైటీ త్రిసభ్య కమిటీ ప్రమాణస్వీకార మహోత్సవం

**పాల్గోన్న కాపు కార్పోరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు**

**నరసాపురం**సొసైటీ ని అభివృద్ధి పథంలో నడిపించాలని మాజీ మంత్రి, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం మండలం లక్ష్మణేశ్వరం సొసైటీ త్రిసభ్య కమిటీ ప్రమాణస్వీకార మహోత్సవం నిర్వహించారు. చైర్మన్ గా చాగంటి పార్థసారథి, మెంబర్లుగా దొంగ రామలక్ష్మి,గుండుబోయిన వెంకటేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చాగంటి కుటుంబ సభ్యులు సొసైటీ అభివృద్ధి కి చేసిన సేవలు ఎనలేనవన్నారు.అదే బాటలో పార్థసారథి రైతులు సంక్షేమానికి కృషి చేయాలన్నారు. సొసైటీ లో రూ.14కోట్లు వ్యాపారం జరుగుతుందన్నారు.రైతులకు నేరుగా సేవ చేసే భాగ్యం చైర్మన్ దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధి నిరంతరం కృషి చేస్తుందన్నారు. మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు మాట్లాడుతూ చాగంటి సోదరులు సామాజిక సేవా కార్యక్రమాలలో ముందంజ లో ఉన్నారన్నారు.అదే స్పూర్తి తోసొసైటీ అభివృద్ధి కి మరింత కృషి చేస్తారన్నారు. డీసీఎం ఎస్ చైర్మన్ చాగంటి మురళీ కృష్ణ మాట్లాడుతూ జిల్లా లో సొసైటీ లను అభివృద్ధి పథం లో నడిపిస్తామన్నారు. అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యాలు కావాలన్నారు. కార్యక్రమంలో కలవకొలను తాతాజీ, నాగ తులసీరావు, ఆంద్రాజు చల్లారావు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక తెలుగు-వెలుగు ప్రతిక్షణం ప్రజల పక్షం

# అక్రమ షెడ్ నిర్మాణాలకు లక్షలో వసూళ్లు...





## ఏ ఏ అధికారులకు ఎవరి వాట ఎంత ...?

## సీఎం సారు జిహెచ్ఎంసి పై లుక్కెయ్యండి...!!

## పూర్తిగా అవినీతిమయమైన టౌన్ ప్లానింగ్

## ప్రభుత్వం అప్పుల్లో కురుకు పైన పర్వాలేదు

## టౌన్ ప్లానింగ్ అధికారుల జేబు లు నిండితే

## చాలు అన్నట్లుగా ఉంది వ్యవహారం..!

**శేరిలింగంపల్లి తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం ఎదురుగానే అక్రమ షెడ్లు నిర్మాణం కొనసాగుతున్న అధికారులు అటువైపు తిరుగుతున్న వారికి పట్టింపులు ఉండవు ఒకవేళ చూసిన తమకేమి సంబంధం లేదు అన్నట్లుగా వ్యవహరిస్తున్న ఉదావంతం... ప్రభుత్వం ఎటు పోతే మాకేమిటి మా జేబులు మాకు నిండితే చాలు ఎవరు పోతే మాకేమిటి మా ఆస్తులు కూడా బె బెట్టుకుంటే చాలు అన్నట్లుగా అధికారులు వ్యవహరిస్తున్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల అవినీతి అధికారుల బరతం పడతాం అంటూ హెచ్చరికలు జారీ చేసినప్పటికీ ఎలాంటి భయము లేదు జంక్ లేదు. ఓ అధికారి అయితే తనను ఎవరు ఏమి చెయ్యలేరు అన్న భావనలో ఉన్నారు. అటు రాజకీయ పరంగాను ఇటు ఉన్నత స్థాయి అధికారుల బంధుగణం ఉండడంతో తమకు పుష్కలంగా వారి నుండి అన్నదండలు ఉన్నాయని వారి అండతో శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ లో ఆడింది ఆట పాడిందే పాటగా మూడు పువ్వులు ఆరు కాయలు అన్నచందంగా అంచనాలకు అందని అక్రమ ఏసీబీ గా అవతారం ఎత్తారు. ఇప్పటికే శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి కార్యాలయాలపై అవినీతి నిరోధక శాఖలు కన్నేసినట్లు తెలుస్తుంది. విజిలిన్స్ అధికారులు తప్పుడు డాక్యుమెంట్లకు అనుమతులు ఇచ్చారన్న ఆరోపణలకు వాటిపై ఆరా తీస్తున్నట్లు తెలుస్తుంది.

శేరిలింగంపల్లి పరిధిలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫామ్ హౌస్, నార్ని ఎస్టేట్స్ స్ప్రింగ్ వ్యాలీ 100ఫీట్ల దారిలో సంస్కృతి స్కూల్ ఎదురుగా ఎలాంటి అనుమతులు లేకుండా ఓ ప్రైవేట్ వ్యక్తి భారీ అక్రమ షెడ్డు నిర్మిస్తున్నారు. ఆ నిర్మాణానికి శేరిలింగంపల్లి సర్కిల్ 20 టౌన్ ప్లానింగ్ అధికారులకు షెడ్ నిర్మాణ దారుడు తన సూపర్ వైజర్ చేతుల మీదగా లక్షల రూపాయలు ఇచ్చానని మా షెడ్డు పైన ఎవ్వరికీ ఫిర్యాదు చేసిన మమ్మల్ని ఏ అధికారి కూడా ఏమి చేయలేరని ధీమా వ్యక్తం చేస్తున్నాడు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఓ శేరిలింగంపల్లి సర్కిల్ 20 అధికారులు డబ్బుకు దాసోహమై అక్రమ షెడ్ల నిర్మాణాలను సహకరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అందుకనే అధికారులు అక్రమ నిర్మాణాలపై మౌనం వహిస్తున్నారనే సందేహం వ్యక్తమౌతుంది . అక్రమ నిర్మాణాలపై అవగాహన కల్గి ఉంటే ఉన్నతాధికారులకు వివరించి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సింది పోయి వాటికి పూర్తి స్థాయిలో సహకరిస్తున్నట్లుగా టౌన్ ప్లానింగ్ అధికారులు వ్యవహరించడం ఏంటనే సందేహం కలుగుతుంది. పట్టణ ప్రణాళిక విభాగంలో కిందిస్థాయి సిబ్బంది, చైన్ మెన్ ఆ పై స్థాయి అధికారుల వరకు జీహెచ్ఎంసీలో మామూళ్లకు అలవాటు పడడం వల్లనే ప్రతి ఏ గలిలో చూసిన అక్రమ నిర్మాణాలు దర్శనమిస్తున్నాయి. అన్న విమర్శలు లేకపోలేదు. ప్రతినెల అధికారులకు జీతాల కంటే అక్రమ నిర్మాణాలపై వస్తున్న మామూళ్లే లక్షలు దాటి కోట్లలో వెనకస్తున్నారనే విమర్శలు సర్కిల్ చుట్టు చక్కర్లు కొడుతున్నాయి. ఈ లెక్కన అధికారుల అవినీతి సంపాదన ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. సర్కిల్ డిప్యూటీ కమిషనర్, జోనల్ కమిషనర్ స్థాయి అధికారులు మౌనం వహించడంతో కిందిస్థాయి అధికారులు ఆడిందే ఆట పాడిందే పాటగా అవినీతి రాజ్యమేలుతోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తూతూ మంత్రంగా అధికారులు తీసుకుంటున్న చర్యలతో ఫలితం

ఉండదని కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు అక్రమ నిర్మాణాల పైన టౌన్ ప్లానింగ్ అధికారులు పైన చర్యలు తీసుకోవాలని చెప్పిన ఎలాంటి చర్యలు తీసుకోని దుస్థితి నెలకొందని ఇప్పటికైనా పరిస్థితిని సమీక్షించాల్సిన అవసరం ఉందని వాపోతున్నారు. జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్, ఉప కమిషనర్ లు స్పందించి అక్రమ నిర్మాణాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిన సర్కిళ్ల నీ.. ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని ఆక్రమ నిర్మాణాలు చేపట్టే వారిపై అందుకు ప్రోత్సహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని అలాగే జిహెచ్ఎంసి ఆదాయం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

టౌన్ ప్లానింగ్ అధికారుల వల్లే ప్రభుత్వ ఆదాయానికి

గండి నిబంధనల ప్రకారం నిర్మాణాలకు అనుమతులు తీసుకుంటే ప్రభుత్వానికి డిడిలరుపైన డబ్బులు చెలించాల్సి ఉంటుంది కానీ వాటిని తుంగలో తొక్కినట్లు వ్యవహరిస్తూ డిలు చెలించకుండా అడ్డ దారిలో అక్రమంగా షెడ్లను నిర్మిస్తున్నారు. ఇంత జరుగుతున్నా అక్రమ నిర్మాణాలను నిరోధించాల్సిన అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. అధికారులు మామూళ్లు పుచ్చుకొని అక్రమ నిర్మాణాలను ప్రోత్యహిస్తున్నారన్న ఆరోపణలు ఎన్నో ఉన్నాయి. అక్రమ నిర్మాణాలు అంటేనే అధికారులకు బంగారు గుడ్లు పెట్టె బాతుల్లా తయారయ్యాయి.

ఆధారాలతో నిరూపిస్తాం.

శేరిలింగపల్లి సర్కిల్ 20, జీ.హెచ్.ఎం.సీ పరిధిలో చెలరేగుతున్న అక్రమ నిర్మాణదారులు, ప్రేక్షక పాత్రలో టౌన్ ప్లానింగ్ అధికారులు, ప్రభుత్వ నిబంధనలకు తిలోదకాలిస్తున్నారు, చందానగర్ సర్కిల్ లోని పీజేఆర్ రోడ్డులో కె ఎస్ ఆర్ లేఔట్ వద్ద ప్లాట్ నెంబర్ 45 లో ఓ వ్యక్తి ఎలాంటి అనుమతి లేకుండా భారీ నిర్మాణం చేపడుతున్నారు టౌన్ ప్లానింగ్ అధికారుల అండదండలతోటి ఈ నిర్మాణం జరుగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడంలేదని ద్వజమెత్తుతున్నారు. యథేచ్ఛగా బహుళ అంతస్తులు, ఇక్రమ షెడ్ల నిర్మాణాలు.. ఏసిపి, టిపి ఓ, చైన్ మెన్ల లీలలపై ప్రజా శ్రేయస్సు దృశ్య పూర్తి ఆధారాలతో బహిర్గతం చేస్తాం.










# రేవంత్ రెడ్డి ది నిర్భంధ పాలన

**యాదగిరిగుట్ట , సెప్టెంబర్ 17**

జాతీయ సమైక్యత దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు మాజీ ప్రభుత్వ విప్, మాజీ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, అలాగే ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ హృదయ పూర్వక శు భాకాంక్షలు తెలిపారు. వేరువేరుగా వారు ప్రకటనలు జారీ చేశారు. రాచరిక పాలన ముగిసి ప్రజాస్వామ్య పాలన వైపు ఈరోజు అడుగులు వేసిన శుభదినము అని బిక్షమయ్యగౌడ్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పాలన కోసం అసువులు బాసిన వేలాది మంది అమరవీరులకు ఆయన శ్రద్ధాంజలి ఘటించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన నిర్భంధ



పాలనగా ఉందని, ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారని తెలిపారు. రైతులతో సహా ప్రజలంతా ఇబ్బందులు పడుతున్నారని.. ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. ఇక రైతులు తమకు కావలసిన యూరియా... ఎరువులు లేక గోసపడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి మార్పు తెచ్చుకొని ప్రజా పాలన కొనసాగించడం మంచిదని బిక్షమయ్యగౌడ్ సూచించారు.

# సమాచార హక్కు ఐక్యవేదిక అధ్యక్షులు ఆధ్వర్యంలో పీఎం జన్మదిన వేడుకలు

**కౌతాళం** సమాచార హక్కు ఐక్యవేదిక మండల అధ్యక్షులు రామచంద్ర ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలను కస్తూర్బా స్కూల్ నందు నిర్వహించారు.కస్తూరి స్కూల్ నందు 9,10 తరగతుల వారికి మోడీ వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అందులో బాగా రాసిన వారికి మొదటి బహుమతి రెండవది మూడోది బహుమతులు నాయకులు ప్రభుత్వ అధికారులు అలాగే కస్తూర్బా పాఠశాలకు మరియు ఉపాధ్యాయులకు, జ్ఞాపకార్థంగా ఫోటోను, మెమెంటో అందించారు. అలాగే తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ చేత స్థానిక పోలీస్ స్టేషన్ పోలీస్ సిఐ చేత కేక్ కట్ చేసి పి యం కు శుభాకాంక్షలు తెలియజేశారు. సమాచార హక్కు ఐక్యవేదిక మండల అధ్యక్షుడు వై రామచంద్ర మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ జన్మదిన వేడుకలు ముందు ముందు ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో జరుపుకోవాలని సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం బద్రి స్వామి, బసవ స్వామి, శ్రీనివాసులు, ఈరన్న, తాయన్న, అయ్యన్న, వై రమేష్, హుస్సేన్ పీరా, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అన్నదానం, కంటి వైద్య శిబిరం



**పిడుగురాళ్ల,** ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర దామోదర్ దాస్ మోడీ 75వ జన్మదిన పురస్కరించుకొని పిడుగురాళ్లలో “అన్నదాన” కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం బిజెపి యువనేత కే అంజి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి హనుమంత్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశాన్ని ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద శక్తిగా తయారు చేసినటువంటి నరేంద్ర మోడీ కి భారత జాతి రుణపడి ఉంటుందని తెలియజేశారు. వారు భారత దేశ విదేశాంగ విధానాన్ని ప్రతిష్టపరిచిన తీరు చూసి ప్రపంచ దేశాలే నివ్వేరపోతున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ పల్నాడు జిల్లా కన్వీనర్ కుమార్, పెద్ద పిచ్చయ్య, ఆంజనేయులు, సూరి, పొల్లా అమర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐటి రంగంలో భారత్ చాలా బలంగా ఉంది

**అమరావతి సెప్టెంబర్ 17** మహిళల భద్రతలో విశాఖ అగ్రస్థానంలో ఉన్నట్లు ఇటీవల సర్వేలో తేలిందని ఏపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. వివిధ వ్యాపార ఆలోచనలతో




యువత ముందుకొచ్చిందని అన్నారు. విశాఖపట్నంలో గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ బిజినెస్ సమ్మిట్ లో సిఎం మాట్లాడారు. విశాఖలో అద్భుత వాతావరణం ఉందని, సముద్రం, అందమైన కొండలు ఉన్నాయని, అరకు కాఫీ కూడా చాలా ప్రసిద్ధి చెందిందని కొనియాడారు. 1991 లో పివి నరసింహారావు ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చారని, రెండో తరం సంస్కరణలను తాను తీసుకువచ్చానని చెప్పారు.ఎపికి చెందిన ఆర్థిక మంత్రి దేశ పురోగతిలో తన వంతు పాత్ర పోషిస్తున్నారని అన్నారు. సరైన సమయంలో సరైన నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ అని ప్రధాని మోడీ 75 వ జన్మదిన శుభాకాంక్షలు చంద్రబాబు తెలియజేశారు. ప్రధాని మోడీ దేశానికి అతి పెద్ద ఆస్తి అని ప్రశంసించారు. గత నాయుకులు టెలికామ్ రంగంలో సంస్కరణలు చేపట్టలేదని, వాజ్ పేయీ హయాంలో టెలికామ్ రంగంలో సంస్కరణలు మొదలయ్యాయని పేర్కొన్నారు. మౌలిక సౌకర్యాల రంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారని, ఐటి రంగంలో భారత్ చాలా బలంగా ఉందని అన్నారు. గణితం, ఆంగ్లంలో ముందుండడం కలిసి వస్తోందని చంద్రబాబు స్పష్టం చేశారు.

తెలుగు-వెలుగు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి సత్తా చూపించాలి

- హోం మంత్రి అనిత సమక్షంలో టీడీపీలో చేరిన పాయకరావుపేట వైసీపీ నేతలు
- పాయకరావుపేట ఇంకో 20 ఏళ్ళ కూటమి విజయం సాధిస్తుంది
- స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పని చెయ్యాలి
- హోం మంత్రి అనిత

**విజయవాడ,** విజయవాడలోని ఎస్ఎల్వీ కన్వెన్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన వైసీపీ కీలక నేతలు, ప్రజాప్రతినిధులు టీడీపీలో చేరారు. హోం మంత్రి వంగలపూడి అనిత సమక్షంలో వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పి.పి బొలిశెట్టి గోవిందరావు, మాజీ వైస్ ఎం.పి.పి బొలిశెట్టి సారదాకుమారి, ప్రస్తుత యస్ రాయవరం ఎం.పి.పి కేశిబోయిన వెంకటలక్ష్మి, వైసీపీ జిల్లా కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు టీడీపీలో చేరారు. అలాగే యస్ రాయవరం, ఒమ్మవరం, కర్రివాణిపాలెం గ్రామాల సర్పంచులు, పలువురు ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూపార్టీ బలోపేతం ఒకవైపు ? రానున్న లోకల్ ఎన్నికలు మరోవైపు అని అన్నారు. గత ఎన్నికల్లో 44 వేల మెజార్టీతో గెలిచాం. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థుల విజయం నా లక్ష్యమన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడాలని చెప్పారు. ఇంకో 20 ఏళ్ళ పాయకరావుపేటలో ఎన్డీయే విజయం సాధించాలన్నారు. అలాగే, తెలుగుదేశం పార్టీలో గౌరవం, ప్రాధాన్యత ఉంటుందని, నియోజకవర్గ అభివృద్ధే ముఖ్యలక్ష్యమని హోం మంత్రి స్పష్టం చేశారు. 25 సంవత్సరాలు పని చేసిన పార్టీలో నాకు గౌరవం దక్కలేదని, తెలుగుదేశంలో చేరడం నాకు సంతోషంగా ఉందని బొలిశెట్టి గోవిందరావు అన్నారు.

## కడప జిల్లా భాకరాపేట సమీపంలో ఆర్టీసీ బస్సు బోల్తా

**కడప** భాకరాపేట దగ్గర ఒక ఆర్టీసీ బస్సు బోల్తా పడింది. ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును తప్పించబోయి కల్వర్టులోకి బద్వేలు ఆర్టీసీ డిపో బస్సు దూసుకుపోయి బోల్తాపడింది. ఘటనలో బస్సు డ్రైవర్ నారాయణకు స్వల్ప గాయాలు అయ్యాయి. కండక్టర్ శివయ్యకు చెయ్యి విరిగినట్లు సమాచారం. బస్సులో ప్రయాణిస్తున్న 40 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. క్షతగాత్రులను హుటాహుటిన కడప సర్వజన ఆసుపత్రికి బెటాలియన్ పోలీసులు తరలించారు.

## ఇద్దరు చైన్ స్నాచర్ల అరెస్టు

**హైదరాబాద్** గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్ కేసులో ఇద్దరు నిందితులను గచ్చిబౌలి పోలీసులు అదుపులోకి తీసుకున్న తీసుకున్నారు. ఈ కేసు విషయంలో మాదాపూర్ ఏసీపీ శ్రీధర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 15న మధ్యాహ్నం అమెజాన్ ఉద్యోగి రేలా గౌడ్ తన క్యాబ్కి వెళ్లే సమయంలో, అమెజాన్ దగ్గర పరిచయం పెంచుకొని ఆమె చేతికి ఉన్న 6 గ్రాముల బంగారు బ్రేస్లెట్ను ఇద్దరు నిందితులు దొంగిలించారు. ఆమె తక్షణమే డయల్ 100 కి కాల్ చేసి ఫిర్యాదు చేసింది. డయల్ హండ్రెడ్ ఫిర్యాదు కాల్ తో రంగంలోకి దిగిన గచ్చిబౌలి పోలీసులు, సీసీటీవీ దృశ్యాల ఆధారంగా ఇద్దరు నిందితులను నరేందర్, ఆశీష్ కుమార్ ను అదుపులోకి తీసుకున్నారు. వీరిద్దరూ హైదరాబాద్కు చెందినవారీగా గుర్తించారు. వారి వద్ద నుండి చోరీ చేసిన బ్రేస్లెట్తో పాటు వాడిన బైక్, మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకుంది. ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన దొంగలు కూడా ఈ ప్రాంతంలో ఇలాంటి నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు. స్నాచింగ్, మరి ఏమైనా అపాయం జరిగినప్పుడు వెంటనే డయల్ 100,122 కు సమాచారం ఇవ్వాలని ఏసీపీ తెలిపారు. కొత్త వారితో పరిచయం పెంచుకునే సమయంలో మహిళలు జాగ్రత్త వహించాలని, ఎటువంటి అత్యవసర పరిస్థితి వచ్చిన పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

### నెల్లూరులో ఘోర రోడ్డు ప్రమాదం

**నెల్లూరు** నెల్లూరు జిల్లా సంఘం మండలం ఇసుక టిప్పర్ లారీ రాంగ్ రూట్లో వచ్చి కారును ఢీ కొన్న ప్రమాదంలో ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందారు. నెల్లూరు జిల్లా సంగం మండలం పెరమన వద్ద ముంబై జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా దూసుకొచ్చిన ఇసుక టిప్పర్ రాంగ్ రూట్లో వెళ్లి కారును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు అక్కడికక్కడే మృత్యువాతపడ్డారు. కారును ఢీకొట్టి ఆపై కొంత దూరం వరకు కారును టిప్పర్ లాక్కెళ్లింది. దీంతో కారు పూర్తిగా నుజ్జునుజ్జు అయ్యింది. మృతుల్లో నలుగురు పురుషులు, ఇద్దరు మహిళలు, ఒక బాలిక మృతి చెందింది. మృతులు నెల్లూరు జిల్లా కేంద్రంలోని ముత్తుకూరు గేటు సమీపంలో గుర్రం వారి వీధికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. మృతుల్లో శేషం శేరమ్మ(42), శేషం బాలవెంగయ్య(40), తాళ్లూరి రాధా(38), తాళ్లూరి శ్రీనివాసులు (42), తెల్లగుండ్ల లక్ష్మి(40), తెల్లగుండ్ల శ్రీనివాసులు ఉన్నారు.

## విద్యార్థుల పూర్తి ఫీజు బకాయిలు రు.800 కోట్లు వెంటనే విడుదల చేయాలి

రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య డిమాండ్



**హైదరాబాద్ సెప్టెంబరు 17**

కళాశాలల బంద్ విరమణ సందర్భంగా ప్రభుత్వం చర్చలు జరిపి 8 వేల కోట్లు బకాయిలు ఉంటే, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యకు మాత్రం కేవలం 600 కోట్లు కేటాయించి చేతులు దులువుకునే ప్రయత్నం చేయడం సరికాదని 600 కోట్లు ఏమూలలకు సరిపోతాయని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య ప్రశ్నించారు. బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో నిరుద్యోగ జెఎసి ఛైర్మన్ నీల వెంకటేశ్, బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వగిళ్ళ సతీష్ అధ్యక్షత జరిగిన మీడియా సమావేశంలో ఆర్. కృష్ణయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఒక్కొక్క కాంట్రాక్టర్కు 6, 7 కోట్లు ఏక కాలంలో చెల్లిస్తూ, చదువుకునే 14 లక్షల మంది విద్యార్థులకు స్కాలర్షిప్లు, ఫీజుల రీయంబర్స్మెంట్ బకాయిలు 8 వేల కోట్లు ఇవ్వడానికి అవరోధం ఏమిటని ఆయన నిలదీశారు. అనేక ఇతర పథకాలకు ఉదారం బడ్జెట్ కేటాయిస్తూ రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దే ఈ పథకాలకు బడ్జెట్ కేటాయించకపోవడం దుర్మార్గమైన చర్యని విమర్శించారు. మూసి సుందరీకరణకు లక్షా 50 వేల కోట్లు, ఫోర్త్ సీటికి లక్ష కోట్లు కేటాయిస్తామని సిఎం రేవంత్రెడ్డి ప్రకటించారని, కాని విద్యార్థుల ఫీజులు చెల్లించడానికి డబ్బులు లేవనడం విద్యను నిర్లక్ష్యం చేయడమేనని విమర్శించారు. దీని వెనుక బిసి, ఎస్సీ, ఎస్టీ 1 విద్యార్థులు చదువుకోరాదనే కుట్ర, అసూయ, ద్వేషం, ఓర్వలేని తనం, దుర్బుంది దాగి ఉందని ఆరోపించారు. ఫీజుల బడ్జెట్ చెల్లించక పోతే రాష్ట్రంలో యుద్ధమే కొనసాగుతుందని, దసరా తరువాత విన్నూత వద్దతిలో ఆందోళనలు కొనసాగిస్తామని, బడ్జెట్ విడుదల చేసేంతవరకు ఉద్యమాలు ప్రతి రోజు కొనసాగుతాయని ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు. విద్య రాజ్యాంగ బద్దమైన హక్కుని ఎస్సీ, ఎస్టీ, బిసి, పేద కులాల అభివృద్ధికి తోడ్పడుతుందని, ఈ వథకాన్ని ప్రభుత్వం నీరుగార్చుతున్నదని, ప్రభుత్వం ఒక ప్రక్క ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నామంటునే అనేక పథకాలకు లక్షల కోట్లు దొరికన చోటల్లా అప్పులు చేస్తూ, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యకు మాత్రం కేవలం 600 కోట్లు కేటాయించి చేతులు దులువుకునే ప్రయత్నం చేయడం సమంజనం కాదన్నారు. 22 నెలల క్రితం అధికారంలోకి వచ్చన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు 20 రూపాయలు కూడా విడుదల చేయలేదని, ఈ పథకం అమలుకు నాలుగు శాఖల ద్వారా బడ్జెట్లో 5 వేల కోట్లు కేటాయించి, ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా ల్యాప్స్ చేసిందని, కేంద్ర ప్రభుత్వం కూడా ఎస్సీ, ఎస్టీలకు ఈ పథకం కింద వేల కోట్లు కేటాయిస్తున్నదని, వీటిని ఎం చేస్తున్నారని ఆర్.కృష్ణయ్య ప్రశ్నించారు. ఈ సమావేశంలో మణికంఠ ,మోడీ రాందేవ్ , లింగయ్య, రవికుమార్ యాదవ్, నిఖిల్, నరేష్ గౌడ్, కౌశిక్, శివ, లీలావతి తదితరులు పాల్గొన్నారు

## మహిళలూ....ప్రత్యేక ఆరోగ్య శిబిరాల సేవలను వినియోగించుకోండి

తల్లుల ఖాతాల్లో రూ.19 వేల కోట్లు జమ

లక్ష యూనిట్ల రక్త సేకరణే లక్ష్యం

నేటి నుండి అక్టోబర్ 2 వరకు "స్వస్థ నారీ, సశక్త్ పరివార్ అభియాన్" శిబిరాల నిర్వహణ

హైదరాబాద్ లో కార్యక్రమాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

కేంద్ర, రాష్ట్ర మంత్రులు కిషన్ రెడ్డి, దామోదర రాజనర్సింహలతో కలిసి వర్చువల్ గా ప్రధాని ప్రసంగాన్ని తిలకించిన సంజయ్

ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని "స్వస్థ నారీ, సశక్త్ పరివార్ అభియాన్" పేరిట కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రత్యేక ఆరోగ్య కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కోరారు. ప్రధాన మంత్రి మాతృ వందన యోజన కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు తల్లుల బ్యాంకు ఖాతాల్లో రూ.19 వేల కోట్ల నగదును జమ చేసినట్లు తెలిపారు. కేంద్ర ఆరోగ్య, కుటుంబ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఈరోజు నుండి మహాత్మాగాంధీ జయంతి వరకు (17 సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్ 2025 వరకు) "స్వస్థ నారీ, సశక్త్ పరివార్ అభియాన్" ఆరోగ్య కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. మధ్యప్రదేశ్లోని ధార్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అమీర్ పేటలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహాలతో కలిసి బండి సంజయ్ ఈ కార్యక్రమాన్ని వర్చువల్ గా వీక్షించారు. ఈ సందర్భంగా అమీర్ పేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో "స్వస్థ నారీ, సశక్త్ పరివార్ అభియాన్" శిబిరాలను కిషన్ రెడ్డి, రాజనర్సింహాలతో కలిసి బండి సంజయ్ ప్రారంభించారు. అనంతరం మీడియాకు ప్రకటన విడుదల చేశారు." "స్వస్థ నారీ, సశక్త్ పరివార్ అభియాన్" పేరిట 15 రోజులపాటు దేశవ్యాప్తంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు (ం౦ఓబ), కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు (అఊఅబ), ఇతర ఆరోగ్య కేంద్రాల్లో పెద్ద ఎత్తున ఆరోగ్య శిబిరాలు నిర్వహించబోతున్నాం. దీంతోపాటు మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న పోషణ మాహ్ కార్యక్రమాలు నిర్వహిస్తాం." అని తెలిపారు. అందులో భాగంగా మహిళలకు ప్రత్యేక ఆరోగ్య శిబిరాల్లో బీపీ, షుగర్ (డయాబెటిస్) స్క్రీనింగ్, నోటి క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వికల్ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు నిర్వహిస్తారని, యువతులకు, మహిళలకు అనీమియా పరీక్షలు నిర్వహించడంతోపాటు తగిన కౌన్సెలింగ్ అందిస్తారని పేర్కొన్నారు. క్షయ (ꢀః) పరీక్షలతోపాటు గిరిజన ప్రాంతాల్లో సికిల్ సెల్ వ్యాధి (ꢂఅఆ) స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించడమే కాకుండా ఈ శిబిరాల్లో గైనకాలజిస్టులు, నేత్ర వైద్యులు, ఇఎెు, చర్మ వైద్యులు, మానసిక వైద్యులు, డెంటల్ డాక్టర్లు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. మహిళలంతా ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు. మాతా శిశు సంరక్షణ లో భాగంగా గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరీక్షలు (ంఎెఅ) నిర్వహించి కౌన్సెలింగ్ ఇస్తారని తెలిపారు. మదర్-చైల్డ్ ప్రొటెక్షన్ కార్డుల పంపిణీ చేస్తారని, పిల్లలకు అవసరమైన టీకాలు వేస్తారని వివరించారు. ప్రధాన మంత్రి మాతృ వందన యోజన (ఖఓఓఎజ)లో భాగంగా ఇప్పటి వరకు 4 కోట్ల మందికిపైగా తల్లులకు కేంద్రం లబ్ధి చేకూర్చింది. వారి ఖాతాల్లోకి నేరుగా 19 వేల కోట్ల రూపాయలను జమ చేసినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. మొదటి సంతానంకు 5 వేల రూపాయల ఆర్థిక సాయం ఇప్పటికే కేంద్రం అందిస్తోందని, ఒకవేళ రెండో సంతానం అమ్మాయి పుడితే అదనంగా మరో 6 వేల రూపాయల సహాయం అందిస్తున్న విషయాన్ని వివరించారు."యవతులకు, మహిళలకు ఆరోగ్య శుభ్రత, పోషణ పై ప్రత్యేక అవగాహన సెషన్లు నిర్వహిస్తారు. స్వయంసహాయక గ్రూపులు (ꢂఊఉబ), పంచాయతీ రాజ్ సంస్థలు (ఖఖీఎబ) ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. వంటనూనె వినియోగాన్ని కనీసం 10 శాతం తగ్గించేందుకు సలహాలు ఇస్తారు. వీటితోపాటు పోషణ సలహాలు, వెల్నెస్ సెషన్లు నిర్వహిస్తారు"అని పేర్కొన్నారు."ꢀః (క్షయ) ముక్త్ భారత్ మోదీ సర్కార్ లక్ష్యంగా కేంద్రం చర్యలు తీసుకుంటోంది. ఇందుకు తోడ్పాటు అందించే వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో నిక్షయ మిత్ర నమోదు పేరుతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నాం. ꢀః బాధితులను దత్తత తీసుకోవడానికి ముందుకొచ్చే వ్యక్తులు, సంస్థలను ప్రోత్సహిస్తాం. లిలిలి.నితిఎబష్ట్రజీఎ.తిని లో వాలంటీర్లను నమోదు చేసి వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తాం."అని తెలిపారు.

## తీన్మార్ మల్లన్న కొత్త పార్టీపై పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ స్పందన

పార్టీ నిర్ణయాలను వ్యతిరేకించడం వల్లే తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేశాం

ఎవరు పార్టీలు పెట్టినా స్వాగతిస్తామని వ్యాఖ్య

తెలంగాణ విలీన దినోత్సవానికి, కవితకు ఏం సంబంధమని ప్రశ్న



**హైదరాబాద్**

తెలంగాణ విలీనంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర ఏమీ లేదంటూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో స్పందించారు. కవితకు చరిత్రపై అవగాహన లేదంటూ ఆయన విమర్శించారు. "అసలు కవిత ఎప్పుడు పుట్టారు? ఆమెకు చరిత్ర తెలుసా?" అంటూ సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ విలీన దినోత్సవానికి, కవితకు ఏం సంబంధమని ఆయన నిలదీశారు. చారిత్రక వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే మంచిదని హితవు పలికారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అంశంపై కూడా మహేశ్ గౌడ్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నిర్ణయాలను వ్యతిరేకించినందువల్లే తీన్మార్ మల్లన్నను పార్టీ నుంచి సస్పెండ్ చేయాల్సి వచ్చిందని ఆయన వివరించారు. అయినప్పటికీ, బీసీల హక్కుల కోసం పోరాడే నాయకుడిగా మల్లన్నను తాను గౌరవిస్తానని అన్నారు. రాజకీయాల్లో ఎవరు పార్టీలు పెట్టినా స్వాగతిస్తామని, మల్లన్న కొత్త పార్టీ నిర్ణయాన్ని కూడా ఆహ్వానిస్తున్నామని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు.

ఇదే సందర్భంగా పార్టీ అంతర్గత వ్యవహారాలపైనా ఆయన స్పందించారు. కోమటిరెడ్డి సోదరులు తమ అభిప్రాయాలను బాహాటంగానే వెల్లడిస్తారని, కాంగ్రెస్ పార్టీలో ఆ మేరకు స్వేచ్ఛ ఉందని తెలిపారు. అయితే, ఆ స్వేచ్ఛను అలుసుగా తీసుకుని ఎవరైనా 'రెడ్ లైన్' దాటితే మాత్రం ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టంగా హెచ్చరించారు. పార్టీ క్రమశిక్షణను అతిక్రమించే చర్యలను సహించబోమని తేల్చిచెప్పారు.

తెలంగాణ తెలుగు-వెలుగు

# ప్రధాని మోదీ బయోపిక్



భారత ప్రధాని నరేంద్ర మోదీ జీవిత చరిత్ర వెండితెరకెక్కబోతున్నది. 'మా వందే' పేరుతో రూపొందించనున్న ఈ చిత్రానికి క్రాంతికుమార్ సి.హెచ్. దర్శకత్వం వహిస్తారు. నరేంద్ర మోదీ పాత్రను మలయాళ నటుడు ఉన్ని ముకుందన్ పోషిస్తున్నారు. మోదీ వ్యక్తిగత, రాజకీయ జీవితంలోని ఆసక్తికరమైన సంఘటనలు, ఆయన ఎదుర్కొన్న సవాళ్లను ఈ సినిమాలో చూపించబోతున్నామని, అంతర్జాతీయ ప్రమాణాలతో పాన్ ఇండియాతో పాటు ఇంగ్లీష్‌లోనూ తెరకెక్కించబోతున్నామని నిర్మాత వీర్ రెడ్డి ఎం. తెలిపారు. ఎన్నో పోరాటాల కన్నా తల్లి సంకల్పం గొప్పదనే సందేశాన్నిస్తూ ప్రధాని మోదీ జీవితంలోని యథార్థ సంఘటనలను ఈ సినిమాలో ఆవిష్కరించబోతున్నామని దర్శకుడు క్రాంతికుమార్ పేర్కొన్నారు. ఈ చిత్రానికి కెమెరా: కె.కె.సెంథిల్ కుమార్, సంగీతం: రవి బస్రూర్, నిర్మాణ సంస్థ: సిల్వర్ కాస్ట్ క్రియేషన్స్, ప్రొడక్షన్ డిజైన్: సాబు సిరిల్, రచన-దర్శకత్వం: క్రాంతికుమార్ సి.హెచ్.

# సందిగ్ధంలో దాదాసాహెబ్‌ఫాల్కే బయోపిక్

భారతీయ సినీ పితామహుడుగా అభివర్ణించే దాదాసాహెబ్‌ఫాల్కే జీవిత కథను వెండితెర దృశ్యమానం చేయడానికి అగ్ర హీరో అమీర్‌ఖాన్, దర్శకుడు రాజ్‌కుమార్ హీరానీ గతకొంతకాలంగా ప్రయత్నాలు చేస్తున్నారు. స్క్రిప్ట్‌వర్క్ మొత్తం పూర్తయిందని, అక్టోబర్‌లో సినిమాను లాంఛనంగా ప్రారంభిస్తారని వార్తలొచ్చాయి. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఈ ప్రాజెక్ట్‌ను అమీర్‌ఖాన్ తాత్కాలికంగా వాయిదా వేసినట్లు తెలిసింది. అమీర్‌ఖాన్-రాజ్‌కుమార్ హీరానీ కలయికలో గతంలో త్రీ ఇడియట్స్, పీకే వంటి బ్లాక్‌బస్టర్ హిట్స్ వచ్చాయి. దాంతో తాజా ప్రాజెక్ట్‌పై సర్వత్రా ఆసక్తి మొదలైంది. అయితే ఈ సినిమా స్క్రిప్ట్ విషయంలో అమీర్‌ఖాన్ అసంతృప్తిగా ఉన్నారని అంటున్నారు. 'ప్రేక్షకుల్ని థియేటర్‌కు రప్పించే ఎలిమెంట్స్ ఈ స్క్రిప్ట్‌లో లేవు.





# సిడ్నీ స్వీనీతో బాలీవుడ్ భారీ డీల్!

హాలీవుడ్ స్టార్ నటి సిడ్నీ స్వీనీ బాలీవుడ్‌లోకి అడుగుపెట్టబోతున్నట్లు తెలుస్తుంది. ఇండియాకు చెందిన ఒక అగ్ర నిర్మాణ సంస్థ భారతీయ చిత్రంలో నటించడానికి ఆమెకు ఏకంగా రూ.530 కోట్లు ఆఫర్ చేసినట్లు తెలుస్తుంది. ఒకవేళ ఇదే నిజమైతే భారత సినీ చరిత్రలోనే ఇది అత్యంత ఖరీదైన చిత్రాలలో ఒకటిగా నిలవనుంది. ఈ సినిమాలో సిడ్నీ ఒక యువ అమెరికన్ స్టార్ పాత్రలో కనిపించనుందని ఆమె ఒక భారతీయ సెలబ్రిటీతో ప్రేమలో పడుతుందని కథనం చెబుతోంది. సినిమా షూటింగ్ 2026 ప్రారంభంలో న్యూయార్క్, పారిస్, లండన్, దుబాయ్‌లతో సహా పలు అంతర్జాతీయ నగరాల్లో జరగనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ఆఫర్‌కు సిడ్నీ మొదట ఆశ్చర్యపోయినా ప్రాజెక్ట్ ఆమెకు ఆసక్తికరంగా ఉందని ఆమె సన్నిహితులు చెబుతున్నారు. అయితే, ఈ వార్తలపై సిడ్నీ స్వీనీ లేదా ఆ నిర్మాణ సంస్థ నుండి ఎలాంటి అధికారిక ప్రకటన ఇంకా రాలేదు. కాబట్టి, ఇది కేవలం ఊహాగానాలేనా లేక నిజంగానే ఈ ప్రాజెక్ట్ తెరకెక్కుతుందా అనేది తెలియాలంటే మరికొన్ని రోజులు వేచి చూడక తప్పదు.

# దిశ పటాని ఇంటి వద్ద కాల్పుల ఘటన... ఇద్దరు ఎన్‌కౌంటర్



ఉత్తరప్రదేశ్‌లోని బరేలీలో బాలీవుడ్ నటి దిశా పటానీ ఇంటి వద్ద కాల్పుల కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరు నిందితులను పోలీసులు ఎన్‌కౌంటర్ చేశారు. ఢిల్లీ పోలీసులు ఈ విషయాన్ని ధ్రువీకరించారు. కాల్పులకు పాల్పడిన వారు ఎక్కడ ఉన్న పట్టుకుని తీరుతామని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ హామీ ఇచ్చిన మరుసటి రోజే ఈ ఘటన జరగడం గమనార్హం. ఢిల్లీ శివారు ఘజియాబాద్ ట్రోనికా సిటీలో ఇద్దరు నిందితులు రవీంద్ర, అరుణ్‌ను ఉత్తరప్రదేశ్ స్పెషల్ టాస్క్‌ఫోర్స్, ఢిల్లీ పోలీసులు గుర్తించారు. నిందితులను అదుపులోకి తీసుకునే క్రమంలో ఎదురుకాల్పులు జరిగాయి. కాల్పుల్లో నిందితులకు తీవ్ర గాయాలు కావడంతో.. ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇద్దరు నిందితులు ప్రాణాలు విడిచారు. ఘటనాస్థలి నుంచి తుపాకులు, పెద్ద మొత్తంలో బుల్లెట్లు స్వాధీనం చేసుకున్నారు.

# మిడిల్ క్లాస్‌కు నచ్చే సినిమా

'సినీరంగంలో సక్సెస్ పర్సంటేజ్ చాలా తక్కువ. ఒక సినిమా తీసి హిట్ కొడదామంటే కుదరదు. ఫలితాలతో సంబంధం లేకుండా మంచి కథలతో సినిమాలు చేయాలన్నదే నా లక్ష్యం' అన్నారు విజయ్‌పాల్ రెడ్డి అడిదల. అంకిత్ కొయ్య, నీలఖి జంటగా ఆయన నిర్మించిన 'బ్యూటీ' చిత్రం ఈ నెల 19న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా నిర్మాత విజయ్‌పాల్ రెడ్డి మాట్లాడుతూ "బ్యూటీ' సినిమా టైటిల్ క్యాచీగా ఉండటంతో ప్రేక్షకులకు బాగా రీచ్ అయింది. ప్రచార చిత్రాలకు కూడా మంచి స్పందన లభించింది. ఈ సినిమాలో అందమైన ప్రేమకథతో పాటు హృదయాన్ని కదిలించే ఎమోషన్స్ ఉంటాయి. ప్రతీ మిడిల్ క్లాస్ ఫ్యామిలీ చూడాల్సిన సినిమా ఇది. తల్లిదండ్రులకు కూడా ఈ సినిమాలో చర్చించిన అంశం బాగా నచ్చుతుంది. దాదాపు 150 థియేటర్లలో ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నాం. ఈ సినిమాను ఇప్పటికే చాలా మంది చూశారు. కొందరైతే 'బేబీ' 'కోర్ట్' ట్రస్టెల్లో ఉందని మెచ్చుకున్నారు. తప్పకుండా ఈ సినిమా అన్ని వర్గాలను ఆకట్టుకుంటుందనే నమ్మకం ఉంది' అన్నారు.



# పవన్ కల్యాణ్ ఓజీ సినిమా టికెట్ల ధరల పెంపు..

## ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ



హరిహరవీరమల్లు డిసప్పాయింట్ తర్వాత పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ఫ్యాన్స్ ఆశలన్నీ ఓజీ చిత్రంపైనే ఉన్నాయి. సుజిత్ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ముఖ్యంగా ఈ సినిమాలో పవన్ కల్యాణ్ లుక్, క్యారెక్టరైజేషన్ అభిమానులకు ఎంతగానో నచ్చాయి. దీంతో ఈ సినిమా కచ్చితంగా బాక్సాఫీస్‌ను బద్ధలకొడుతుందని పక్కాగా చెబుతున్నారు. అందుకే ఈ నెల 25నవిడుదల అవుతున్న ఈ సినిమా కోసం ఫ్యాన్స్ ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే ఓజీ సినిమా టికెట్లపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. చిత్ర బృందం విజ్ఞప్తి మేరకు ఏపీ ప్రభుత్వం బెనిఫిట్ షోకు అనుమతినిచ్చింది. అలాగే కొన్ని రోజుల పాటు టికెట్ ధరలను పెంచుకునేందుకు అంగీకరించింది. ఈ మేరకు బుధవారం నాడు హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కుమార్ విశ్వజీత్ మెమో జారీ చేశారు. ఈ జీవో ప్రకారం.. ఈ నెల 25న తెల్లవారుజామున ఒంటిగంటకు ప్రదర్శించే బెనిఫిట్ షో టికెట్ ధరను రూ.వెయ్యిగా నిర్ణయించింది. సినిమా విడుదల రోజు నుంచి అక్టోబర్ 4 వరకు అంటే పది రోజుల పాటు టికెట్ ధరలను సింగిల్ స్క్రీన్‌లో రూ.125 (జీఎస్టీ కలిపి), మల్టీప్లెక్స్‌లో రూ.150 (జీఎస్టీ కలిపి) వరకు పెంచుకునేందుకు అవకాశం కల్పించింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని సినిమా థియేటర్లకు ఈ ఉత్తర్వులు వర్తించనున్నాయి.